

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా


సంపుటి : 7 సంచిక : 277 మంగళవారం 08- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









## స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు..

# తీవ్రంగా ఖండించిన సీఎం

- శాసనసభ చరిత్రలో ఇదొక చీకటి రోజు..

ఎమ్మెల్సీని అనర్హుడిగా ప్రకటించాలి: సీఎం

**హైద్రాబాద్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:**

శాసనసభ స్పీకర్‌పై శాసనమండలి సభ్యుడు తాతా మధుసూదన్ చేసిన అత్యంత అభ్యంతరకరమైన, అవమానకరమైన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కించపరిచేలా మాట్లాడటం కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమానం కాదని, యావత్ శాస నసభకు, తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని సీఎం పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణ పరిధిలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడిన అంశాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభ దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. స్పీకర్‌పై ఇంతటి అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం అత్యంత తీవ్రమైన విషయమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చట్టసభల గౌరవాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానం. ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు.. అందరికీ జరిగిన అవమానం అని ముఖ్యమంత్రి అన్నారు. స్పీకర్ తల్లిని సైతం అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైన పోకడకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా శాసనసభలోని ప్రతి సభ్యుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. అడ్డగోలుగా, ఏది పడితే అది మాట్లాడినా చెల్లుతుందని భావించే వారికి గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పీకర్‌పై అత్యంత హేయంగా మాట్లాడిన సభ్యుడిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని శాసన మండలి చైర్మన్‌ను కోరాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకుడు కే. చంద్రశేఖర్ రావు సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్‌పై జరిగిన ఈ అవమానకర ఘటన తెలంగాణ సమాజ ఆత్మగౌరవానికి గాయమైంది. తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు. నాలుగు కోట్ల ప్రజలకు జరిగిన అవమానం అని సీఎం వ్యాఖ్యానించారు. భారతదేశ చట్టసభల చరిత్రలో ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన భాషను ఉపయోగించిన ఘటనలు అరుదని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు ఎవరూ చేయలేదని సీఎం అన్నారు. ఈ సంప్రదాయాన్ని క్షమించి వదిలేస్తే భవిష్యత్తులో చట్టసభల పట్ల గౌరవం మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా ఈ ఘటనపై ప్రతి సభ్యుడు స్పందించాలని, ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించేందుకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవడం ద్వారా సమాజానికి, చట్టసభల పట్ల గౌరవాన్ని కాపాడేలా స్పష్టమైన సందేశం ఇవ్వాలని కోరారు.






- ప్రజాసేవ ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్న రాష్ట్ర ప్రజలు.
- గోల్మాల్ పాలనకు గొడుగు పట్టినట్టుగా రాష్ట్ర పాలన సాగుతుంది.
- అభివృద్ధికి నోచుకోని ప్రజలు అల్లాడుతున్నారు.
- ప్రభుత్వాల హామీలన్నీ పక్క రాష్ట్రాల్లాగా ఉత్త మాటల్లా మిగిలిపోతున్నాయి.
- ప్రజా తీర్పుకు అనుకూలమైన పాలన సాగిస్తున్నారా.
- అన్ని కులాలు ఆగమైపోతున్నాయి.
- మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి జరుగుతుంది.
- కల్పితాలకు కళ్లెం వెయ్యకపోతే కష్టమే.
- అధికార "చట్టాలు" అందరికా కొందరికేనా.!
- డాక్టర్ బరిగెల శివ.

**హైదరాబాద్, సెప్టెంబర్ 07, జై భీమ్ డెస్క్ :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అనుకోని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. అధికార పదవులను దురహంకారానికి వాడకుంటూ ప్రజాసేవ కోసం ఉపయోగించాలనే తపన రాజకీయ వర్గాల్లో లేకపోవడం గమనిస్తుండగా ప్రస్తుత రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఎవరూ లేరనే విధంగా రాజకీయ పదవుల అవసరాలు రాజకీయ నాయకులను పూర్తిగా మారుస్తున్నాయని అన్నారు. పదవుల అవకాశాల కోసం ఎదురుచూడడంలో రాజకీయ నాయకులు పోటీపడుతుండగా అవకాశం ఉన్నప్పుడే అధికార పదవులను అందిపుచ్చుకోవాలని తహతహలాడుతున్న రాజకీయ నాయకులు లేకపోలేదన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు కొంతమంది నాయకులకు నిత్యవసరంగాను, అత్యవసరంగానూ ఉపయోగపడు తుండగా మరి కొంతమంది నాయకులకు అందనంతా దూరాన ఉంటున్నాయని అన్నారు.దీన్ని బట్టి చూస్తే రాజకీయ పదవుల ప్రయోజనాలు ప్రభుత్వాలు అనుకూల వర్గాలకు ఒకరకంగా అనుకూలంగా లేని వర్గాలకు మరోరకంగా, ఉపయోగకరంగా మారుతున్నాయని వివరించారు.కొంతమంది వ్యాపారస్తులు పదవులతో సంబంధం లేకుండా రాజకీయాలతో సంబంధం లేకుండా వ్యక్తిగత వ్యాపారాల అభివృద్ధిని రాజకీయ పదవుల్లో ఉన్న నాయకులను శాసించైన పొందుతుండడం రాష్ట్రంలో కొత్తరకమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయన్నారు.

**ప్రజల సమస్యలపై పట్టింపు ఎక్కడ.**

ప్రజలను పట్టించుకోవడం కోసం మాత్రమే రాజకీయ నాయకులు రాజకీయ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ప్రజల తరపున నిలబడగలరనే పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉంటుండగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేని పద్ధతిలో రాష్ట్ర పాలన సాగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చిన్నబోతున్నారని రైతుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని మరిచి పోయిందని వాపోయారు.ఒకవైపు రైతు సంక్షేమానికి పాటుపడుతున్నా మంటు తెలుపుతున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు గా రైతు సేవలను విడమరుస్తున్నారని రాష్ట్ర పాలన స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయా యని వాటి వల్ల పేద ప్రజల జీవన విధానంపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న ప్రజా సమస్యల పట్ల రాజకీయ నాయకులు పూర్తిస్థాయి మనసును కేంద్రీకరిస్తే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారాలు దక్కవన్నది వాస్తవమన్నారు.ప్రజలను అంటిపెట్టుకొని జీవిస్తూ ప్రజాసేవకు పూర్తిగా న్యాయం చేస్తున్నామని ప్రజాసేవలో నిమగ్నమైపోతూ ప్రజల తరపున సేవలందిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నా రాజకీయ నాయకులందరూ బూటకపు అబద్దాలకు పాల్పడుతున్నారని అన్నారు.

**రాజకీయ పదవుల కోసం రాజకీయ "రాబందుల" పోరాటం.**

అధికార పదవులను రాబట్టుకోవడం కోసం కార్యకర్తలతో, అనునాయులతో ,ధర్నాలు చేయిస్తూ ప్రకటనలు చేయిస్తూ రహస్య సమావేశాలు ఏర్పాటు చేయిస్తూ ముందుకు సాగుతున్న రాజకీయ నాయకులు పదవులు దక్కించుకోవడం కోసం విపరీతంగా పాటుపడుతున్నారని హేళన చేశారు.ప్రజాసేవను కొనసాగిస్తున్న సందర్భంలో అధికార పదవులు వాటి అంతట అవే చేరివచ్చి పడతాయని అలా కాకుండా పదవుల వ్యామోహంలో ప్రజాసేవను మర్చిపోయి పదవుల కోసమే పాకులాడడం రాజకీయాల్లో కొత్తరకమైన పోకడను చూస్తున్నామన్నా రు.ప్రజాసేవకు అనుకూలంగా లేని నాయకులు కూడా రాజకీయ పదవులు కావాలని ఏకంగా కొట్లాటలకు దిగే సందర్భాలను చూడాల్సి రావడం నేటి రాజకీయాలు పూర్తిగా మారిపోతున్నాయి అన్నారు. పదవులు దక్కితే ఒక రకంగా పదవులు దక్కకపోతే మరో రకంగా వ్యక్తిగత స్వభావాలను మార్చుకుంటూ రాజకీయాల మార్పు కోరుకుం టున్నారని అదే సందర్భంలో ప్రతి రాజకీయ నాయకుడు అడ్డమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని స్పష్టం చేశారు.ఒక రకంగా చెప్పాలంటే రాబందుల కన్నా ఎక్కువ కొట్లాటలకు దిగుతున్నారని పద వుల కోసం ఎన్ని చిచ్చులైనా పెట్టి రాజకీయ నిజాయితీని కనపర చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.బీసీ మహిళా మాజీ మంత్రి కొండా సురేఖ పదవి నుంచి తప్పించబడినాక తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవులపై రచ్చ మొదలైందని రాజకీయాల్లో చిచ్చులు రేపపడుతూ పదవుల కోసం ప్రభుత్వ పెద్దలకు దగ్గరవడానికి ప్రతి నాయకుడు తీవ్ర ప్రయత్నాలు చేసుకుంటున్నారు అన్నారు.వాటికి తోడు కాంగ్రెస్ అధిష్టానాన్ని మచ్చిక చేసుకోవడం కోసం ఢిల్లీ బాట పడుతున్నారని పేర్కొన్నారు.వర్షాకాలం అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్పీకర్ను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ ఉచ్చరించడానికి వీలుపడని పదజాలంతో దుర్భాషలాడడం తీవ్ర నేరంగా భావిస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో స్పీకర్ పై గౌరవ మర్యాద లేకుండా మాట్లాడిన ఎమ్మెల్సీని శాశ్వతంగా రాజకీయాల నుండి తొలగిస్తూ అసెంబ్లీ సాక్షిగా నూతన చట్టాన్ని తీసుకురావాలని కోరారు.నేటి రాజకీ యాల్లో క్రమశిక్షణ లోపించిందని హద్దులు దాటి మాట్లాడడం ప్రతి రాజకీయ నాయకునికి అలవాటుగా మారిపోయిందని బూతు పురాణం మొదలుకొని తీవ్ర పదజాలంతో రెచ్చిపోతున్న నాయకులంతా వాళ్ళ రాజకీయ పరిజ్ఞానం వాళ్ళ రాజకీయ నిజాయితీ వాళ్ళ రాజకీయ చైతన్యం వాళ్ళు కనపరుస్తున్న దమ్ము ధైర్యంలో చూపిస్తూ ప్రజలకు వీలైనంత మెలు చేయాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురై రాజకీయాలనుండి శాశ్వతంగా తప్పుకునే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రస్తుతం రగులుకున్న రాజకీయ చిచ్చు ఎన్ని పార్టీలకు చుట్టుకుంటుందో ఎన్ని పరిణామాలను సంభవింపజేస్తుందో వేచి చూడాలన్నారు.



## నవంబర్‌లో కాకతీయ యూనివర్సిటీ

# 24వ స్నాతకోత్సవం

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూత్రప్రాయ అంగీకారం

హన్మకొండ, సెప్టెంబర్ 7 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవ నిర్వ హణకు మార్గం సుగమమైంది. హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 24వ స్నాతకోత్సవానికి హాజరు కావాలని గవర్నర్‌ను ఉపకులపతి ఆహ్వానించారు. స్నాతకోత్సవాన్ని నవంబర్ నెలలో నిర్వహించేందుకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూత్రప్రాయంగా అంగీకరించి నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమ వివరాలను ఉపకులపతి గవర్నర్‌కు వివరిం చారు. గవర్నర్ సూత్రప్రాయ అంగీకారం లభించడంతో 24వ స్నాతకోత్సవ నిర్వహణకు మార్గం సుగమమైందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ కట్లా కూడా పాల్గొన్నారు.


# అసెంబ్లీ గేట్ ఉద్రిక్తతపై హైకోర్టు కీలక ఆదేశాలు..!

**హైదరాబాద్, సెప్టెబర్ 07, జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజే చోటుచేసుకున్న ఉద్రిక్తతలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం కొనసాగుతోంది. పోలీసుల తీరును సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించడంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. పిటిషన్‌పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. శాసనసభ్యుల హక్కులు, సభా వ్యవహారాల్లో పోలీసుల అధికార పరిధికి సంబంధించి ప్రభుత్వానికి, పోలీసు శాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాసనసభ, శాసన మండలి సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోరాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజా ప్రతినిధులు తమ విధుల్లో భాగంగా సభకు హాజరవుతున్న సమయంలో పోలీసుల జోక్యం సరికాదని పేర్కొంది. సభలో సభ్యులు నిబంధనలు ఉల్లంఘించిన సందర్భంలో వారిపై చర్యలు తీసుకునే అధికారం సభాపతికి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది.శాసనసభలో జరిగే వ్యవహారాలకు సంబంధించి సభా నిబంధనలు, ప్రత్యేక అధికారాలు అమల్లో ఉంటాయని కోర్టు పేర్కొంద. సభ్యులు సభా నియమాలను ఉల్లంఘించినా, వారి వ్యవహారంపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. పోలీసులు తమంతట తాముగా శాసనసభ్యులను సభకు హాజరుకాకుండా అడ్డుకోవడం లేదా వారిపై చర్యలు తీసుకోవడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. అయితే అసెంబ్లీ ప్రాంగణం వద్ద శాంతిభద్రతలను పరిరక్షించడం, భద్రత కల్పించడం పోలీసుల బాధ్యతగానే ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో ప్రజాప్రతినిధుల శాసనపరమైన హక్కులకు భంగం కలగకుండా విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని వెల్లడించింది.ఇక బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీ




సులు దురుసుగా వ్యవహరి ంచారన్న ఆరోపణలపైనా హైకోర్టు తీవ్రంగా స్పందించింది. మహిళా ప్రజాప్రతినిధులపై దాడి అనుచిత ప్రవర్తనకు పాల్ప డిన పోలీసు సిబ్బందిని గుర్తించాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఘటనలో బాధ్యులుగా తేలిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఘటనకు సం బంధించిన పూర్తి వివరాలను వివరిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ తరపు న్యాయవాదిని ఆదేశించింది. పిటిషన్‌పై ఇరువైపుల వాదనలు విన్న ధర్మా సనం.. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఇదిలా ఉం డగా.. ఉదయం అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవటంతో ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి అసభ్యక రమైన పదజాలంతో మాట్లాడారు. దీనిపై ఇవాళ అసెంబ్లీలో చర్చ జరిగింది. స్పీకర్ చైర్‌ను అవమానించేలా మాట్లాడిన తాతా మధుపై చర్యలు తీసుకోవాలని సీఎం సహా మంత్రులు, బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. స్పీకర్ సైతం మధు మాటలకు అసెంబ్లీలోనే కంటతడి పెట్టుకున్నారు.



భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.

తేది : 07-09-2026

గౌరవనీయులైన
చైర్మన్ గారికి,
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్,
హైదరాబాద్.

**విషయం: అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులపై పోలీసుల దౌర్జన్యం, దాడి, దూషణలు – రాజ్యాంగబద్ధ హక్కుల ఉల్లంఘనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.**

గౌరవనీయులైన చైర్మన్ గారికి,

మేము భారత రాష్ట్ర సమితికి చెందిన ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులుగా ఈ లేఖను తీవ్ర ఆవేదనతో, ఆందోళనతో మీ దృష్టికి తీసుకువస్తున్నాము.


ఈరోజు రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకు తెలంగాణ శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మా శాసనసభ్యులను అసెంబ్లీ ప్రాంగణం వెలుపల, గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. శాసనసభ్యుల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన పోలీసు అధికారులు అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, దుర్భాషలాడుతూ శారీరకంగా దాడికి పాల్పడ్డారు.

పోలీసులు వ్యవహరించిన తీరు కేవలం ఒక వ్యక్తి లేదా కొంతమంది శాసనసభ్యులపై జరిగిన దాడిగా మేము భావించడం లేదు. ఎస్సీ, ఎస్టీ సామాజిక

# ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెబర్ 07, జై భీమ్ న్యూస్ :**

అసెంబ్లీ బయట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై పార్టీ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, విజయుడు, మాణిక్ రావు, అనిల్ జాదవ్ బషీర్ బాగ్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.మేం శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్నసమయంలో పోలీసులు మా పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా దుర్భాషలాడుతూ శారీరకంగా దాడికి పాల్పడ్డాడు. కేవలం మాపై జరిగిన దాడిగా కాదు.. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఎమ్మెల్యేలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ బయట ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.




## వసంత రాణికి ఘన నివాళి.. ప్రీతమ్ కుటుంబానికి
# డాక్టర్ బరిగెల శివ పరామర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్7, జై భీమ్ న్యూస్ :**
టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ మాతృమూర్తి నాగరిగారి వసంత రాణి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ హాజరై వసంత రాణి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాతృవియోగంతో విషాదంలో ఉన్న నాగరిగారి ప్రీతమ్‌ను డాక్టర్ బరిగెల శివ పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వసంత రాణి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్. రాజు కూడా పాల్గొని వసంత రాణి చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రీతమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు.తల్లి మృతి ప్రతి కుటుంబానికీ తీరని లోటు. ఆ లోటును ఎవరూ పూడ్చలేరు. ఈ విషాద సమయంలో ప్రీతమ్ కుటుంబానికి ఆత్మస్థైర్యం, మనోధైర్యం కలగాలని డాక్టర్ బరిగెల శివ ఆకాంక్షించారు.వసంత రాణి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.

## తెలంగాణలో సర్ గడువు
# మళ్లీ పొడిగింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 07, జై భీమ్ న్యూస్ :**



తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి గడువు పొడిగించింది. ఇవాళ ప్రకటించిన తాజా షెడ్యూల్ ప్రకారం.. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 19న కాకుండా నవంబర్ 9న ప్రచురితం కానుంది. సర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత గడువు పొడిగించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా షెడ్యూల్‌ను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఓటర్లు తమ పేర్లకు సంబంధించి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేసేందుకు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించారు. అలాగే క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియను అక్టోబర్ 15 నుంచి నవంబర్ 5 వరకు కొనసాగించనున్నారు. ఈ ప్రక్రియ ఆగస్టు 17న ప్రారంభమైంది.తెలంగాణలో సర్ ప్రక్రియ జూన్ 25న ప్రారంభమైంది. తొలుత జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించాల్సి ఉండగా.. జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేసి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరించాలని నిర్ణయించారు. అయితే జూలై 15న తొలి సవరణలో బీఎల్వోల ఇంటింటి పర్యటనలను ఆగస్టు 3 వరకు పొడిగించారు. డ్రాఫ్ట్ జాబితా విడుదలను ఆగస్టు 10కు, తుది జాబితా ప్రచురణను అక్టోబర్ 12కు మార్చారు. అనంతరం ఆగస్టు 1న రెండోసారి షెడ్యూల్‌ను సవరించి.. బీఎల్వోల ప్రక్రియను ఆగస్టు 10 వరకు, డ్రాఫ్ట్ జాబితా విడుదలను ఆగస్టు 17కు, తుది జాబితాను అక్టోబర్ 19కు వాయిదా వేశారు. అక్టోబర్ 1నే అర్హత తేదీగా కొనసాగించారు.ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 29న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల కోసం నెల రోజుల సమయం సరిపోదని, ఇంత పెద్ద స్థాయిలో సవరణ చేపడుతున్నందున మరో నాలుగు వారాల గడువు ఇవ్వాలని కోరారు. జూన్ 10 నాటికి తెలంగాణ ఓటర్ల జాబితాలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఎం పేర్కొన్నారు. వీరిలో 73.39 లక్షల ఎంట్రీలు అంటే 21.7 శాతం వరకు కేటగిరీల్లో గుర్తించినట్లు వివరించారు. మొత్తం 2.65 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటైజ్ చేయగా.. 60.50 లక్షల ఫారాల్లో వివిధ రకాల అనుమానాస్పద అంశాలు, మరో 32.36 లక్షల ఫారాల్లో 2002 ఓటర్ల జాబితాతో లింక్ లేకపోవడం వంటి అంశాలు గుర్తించినట్లు తెలిపారు.సాధారణంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం మాత్రమే ఓటు హక్కును కోల్పోయే కారణంగా మారకూడదని సీఎం తన లేఖలో అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సమీప భవిష్యత్తులో ఎన్నికలు లేనందున ప్రక్రియను సమగ్రంగా పూర్తి చేసేందుకు తగినంత సమయం ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్ర సీఈవో సైతం కేంద్ర ఎన్నికల సంఘాన్ని సంప్రదించి మూడు వారాల అదనపు గడువు కోరారు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 93 లక్షల మంది ఓటర్లకు ాx= ప్రక్రియలో భాగంగా నోటీసులు అందాయి. వీరికి సంబంధించిన విచారణలు, పత్రాల పరిశీలన నవంబర్ 5 వరకు కొనసాగనున్నాయి. అనంతరం తుది ప్రక్రియ పూర్తిచేసి నవంబర్ 9న సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.

## గ్రేటర్ వరంగల్‌లో
# యూజర్ చార్జీల దందా?

**వరంగల్, సెప్టెంబర్ 7, జై భీమ్ న్యూస్:**
గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో చెత్త సేకరణకు వసూలు చేస్తున్న యూజర్ చార్జీలపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రాంతాల్లో వాణిజ్య సంస్థలతో పాటు అపార్ట్మెంట్ల నుంచి కూడా పెద్ద మొత్తంలో యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ, వసూలైన మొత్తానికి అధికారిక రశీదులు జారీ అవుతున్నాయా? ఆ మొత్తం బల్దియా ఖాతాలో జమఅవుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ముఖ్యంగా రూ.10 వేల వరకు వసూలు చేసి రూ.2 వేలకే రశీది ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొన్ని అపార్ట్మెంట్లలో నివాసితుల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ కనీసం రశీదు కూడా ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నట్లు సమాచారం. రశీదు లేకుండా వసూలైన డబ్బు బల్దియా లెక్కల్లో ఎలా నమోదవుతోంది? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

**అపార్ట్మెంట్ల నుంచి నెలకు ఎంత?**
నగరంలో వందలాది అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు ఉన్నాయి. వీటి నుంచి నెలకు ఎంత యూజర్ చార్జీ వసూలు చేస్తున్నారు? ఒక్కో అపార్ట్మెంట్ నుంచి ఎంత వస్తోంది? ఎవరు వసూలు చేస్తున్నారు? ప్రతి నెల వసూలైన మొత్తం ఎంత? అందులో బల్దియా ఖాతాలో ఎంత జమ అవుతోంది? అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది.కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలా అయితే వారికి అధికారికంగా ఎవరు బాధ్యతలు అప్పగించారు? వారు వసూలు చేసిన మొత్తానికి రశీదులు ఎందుకు ఇవ్వడం లేదు? వసూలైన డబ్బు ఎవరికి అప్పగిస్తున్నారు? అనే అంశాలపై విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

**వాణిజ్య సంస్థల దగ్గర మరో లెక్క?**
హోటళ్లు, లాడ్జీలు, రెస్టారెంట్లు, చికెన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లు, దుకాణాలు తదితర వాణిజ్య సంస్థల నుంచి యూజర్ చార్జీలు వసూలవుతున్నాయి. వసూలు చేసిన మొత్తం, రశీదులో చూపిన మొత్తం మధ్య తేడా ఉందా? అన్నది తేలాల్సి ఉంది. హనుమకొండ, కాజీపేట, వరంగల్‌లో నెలకు ఎంత వసూలవుతోంది? ఏడాదికి ఎంత? గత రెండేళ్లలో మొత్తం ఆదాయం ఎంత? అందులో ప్రభుత్వ ఖాతాలో ఎంత జమ అయింది? అనే పూర్తి వివరాలను బల్దియా బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**రశీదు-బ్యాంకు జమలపై ఆడిట్ అవసరం**
యూజర్ చార్జీల వ్యవహారంలో నిజానిజాలు తేల్చాలంటే గత రెండేళ్ల రశీదు పుస్తకాలు, కంప్యూటర్ ఎంట్రీలు, వసూలు రిజిస్టర్లు, అపార్ట్మెంట్ వారీ వివరాలు, బ్యాంకు జమలు అన్నింటినీ సరిపోల్చాలి.లెక్కలు సరిపోతే అనుమానాలకు తెరపడుతుంది. తేడాలు ఉంటే బాధ్యులు ఎవరో గుర్తించే అవకాశం ఉంటుంది.





**కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలి**
యూజర్ చార్జీలపై గ్రేటర్ వరంగల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర ఆడిట్ నిర్వహించాలని నగర ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు అవాస్తవమైతే అధికారిక లెక్కలను ప్రజల ముందుంచి స్పష్టత ఇవ్వాలి. అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- ప్రజలు చెల్లించే ప్రతి రూపాయికి రశీదు ఉండాలి.
- ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు చేరాలి..
- యూజర్ చార్జీల లెక్కలన్నీ బహిర్గతం కావాలి!

## వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామికి
# చివరి సోమవారం పూజలు

**హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 7 , జై భీమ్ న్యూస్ :**
శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకొని చారిత్రక వేయిస్తం భాల రుద్రేశ్వరస్వామికి 51 లీటర్ల పాలు, 50 లీటర్ల పెరుగుతో, 31 కేజీల పుట్టతేనెతో, 11 కేజీల ఆవునెయ్యితో, 41 కేజీల చెక్కరతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. శివప్రీతికరమైన సోమవారం భక్తుల కోలాహాల మధ్య దేవాలయం కిటకిటలాడింది. 150 మంది భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహిం చారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమారాణి దంపతులు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైదిక కార్యక్రమాలు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ నిర్వహించారు. ఈనెల 14వ తేదీ నుంచి ఉత్తిష్ఠగణపతి నవరాత్రిఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయశాఖ ఏపీ అడిషనల్



కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ జ్ఞానదేవ్‌రెడ్డి, రాజేంద్రం, మేడారం ఈవో వీరస్వామి, భద్రీనాథ్, అధికారులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**హైదరాబాద్, సెప్టెబర్ 07, జై భీమ్ న్యూస్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గం సోమవారం తాండూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, హామీల అమలులో ఇంకా నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని అన్నారు. ప్రజలు, యువత, నిరుద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు మంగపతి సురేష్ బాబు, బోనగిరి చంద్రశేఖర్, మాసాడి శ్రీరాములు, ఎలుక రాంచందర్, గట్టు సంతోష్ కూమార్, జాడి పోషం, అడువాల సత్యనారాయణ, స్వామి,నాయకులు పాల్గొన్నారు.

# బల్దియాలో 'సత్తి' హవాపై చర్చ




- ఉన్నతాధికారి కను సన్నల్లోనే నాన్-పీహెచ్ వర్కర్
- ఫైళ్ల వ్యవహారాల్లో అనధికార జోక్యంపై ఉద్యోగులు, బాధితుల ఆరోపణలు
- క్షేత్రస్థాయి విచారణతో వాస్తవాలు వెలుగులోకి రావాలని డిమాండ్
- కార్యాలయంలో ఉన్నతాధికారి , బయట సత్తిబాబు పనులు
- 'కూడా' ఆఫీస్ దగ్గరలోనీ అపార్ట్మెంట్లో ఏం జరుగుతుంది?

**వరంగల్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్ :**
గ్రేటర్ వరంగల్ బల్దియాలోని ఓ సర్కిల్‌లో నాన్-పీహెచ్ వర్కర్‌గా పనిచేస్తున్న సత్తి పాత్రపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారికి సన్నిహితంగా ఉంటూ, పనులను సమన్వయం చేస్తున్నారనే ఆరోపణలు సర్కిల్‌లో వినిపిస్తున్నాయి.

**అధికారి కంటే 'సత్తి'ని ముందుగా కలవాల్సిందేనా?**
పనుల కోసం సర్కిల్‌కు వచ్చే కొందరు ప్రజలు, దరఖాస్తుదారులు ముందుగా సతిబాబును సంప్రదించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఆయనను కలవకుండా వెళ్లిన సందర్భాల్లో తమ పనులు ఆలస్యమయ్యాయని కొందరు బాధితులు పేర్కొంటున్నారు.అయితే ఇది సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమా? లేక సత్తికి అనధికారికంగా ప్రాధాన్యత లభిస్తోందా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**చేతులు మారే వ్యవహారంపై ఆరోపణలు**
వివిధ పనులకు సంబంధించి రేటును నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సంబంధిత మొత్తాల విషయంలో కొందరు సిబ్బంది లేదా అధికారులతో సమన్వయం చేస్తూ పనులు పూర్తి చేయిస్తున్నారనే ప్రచారం ఉంది.కొన్ని సందర్భాల్లో వచ్చిన మొత్తాలను ఉన్నతాధికారి సూచనల మేరకు 'సత్తి ' నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ ఆరోపణలను నిర్ధారించడానికి ఎలాంటి ఆధారాలు ఉన్నాయన్నది విచారణలో తేలాల్సి ఉంది.

**3 వేల గజాల వ్యవహారంపై అనుమానాలు**
సుమారు 3 వేల గజాలకు సంబంధించిన ఓ వ్యవహారంలో ఇంటి నంబర్ల కేటాయింపు, రుసుముల చెల్లింపు తదితర అంశాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో అదనపు మొత్తాన్ని డిమాండ్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ,దీనిపై అధికారిక రికార్డులు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలు పరిశీలించాల్సి ఉంది.ఆ ఫైల్‌కు సంబంధించి ఉన్నతాధికారి రాత్రి 10.30 నిమిషాల వరకు పనిచేసినట్లు చెబుతున్న నేపథ్యంలో, నిర్ణయాలు ఏ నిబంధనల ప్రకారం తీసుకున్నారో అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**ఆధారాలతో విచారణకు డిమాండ్**
'సత్తి' పాత్రపై వస్తున్న ఆరోపణలు వాస్తవమా? కేవలం ప్రచారమా? అన్నది తేల్చేందుకు క్షేత్రస్థాయి విచారణ జరపాలని ఉద్యోగులు, పనుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెబుతున్న కొందరు బాధితులు కోరుతున్నారు.అవసరమైతే చట్టపరమైన విధానాల్లో ఫైల్ మూవ్‌మెం ట్, కార్యాలయ సీసీ కెమెరా దృశ్యాలు, సంబంధిత అధికారిక రికార్డులు, చెల్లింపు వివరాలు, అందుబాటులో ఉన్న డిజిటల్ లావాదేవీల ఆధారాలు పరిశీలించాలని వారు కోరుతున్నారు. ఫోన్ కాల్ వివరాల విషయంలోనూ వర్తించే చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగానే పరిశీలన జరగాల్సి ఉంటుంది.

**వాస్తవాలు బయటపడాలంటే..**
నాన్-పీహెచ్ వర్కర్‌గా ఉన్న వ్యక్తికి ఫైళ్ల వ్యవహారాల్లో ఎలాంటి అధికారిక బాధ్యత ఉంది? ఆయన ఏ మేరకు జోక్యం చేసుకుంటున్నారు? పనుల విషయంలో నిర్ణయాలు తీసుకునే అధికారం ఎవరిది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఫైల్ కదలికను ఎవరు ప్రభావితం చేస్తున్నారు? పనులకు సంబంధించి అనధికారిక వసూళ్ల ఆరోపణల్లో నిజమెంత?3 వేల గజాల వ్యవహారంలో నిబంధనలు పాటించారా? 'సత్తి' పాత్రకు సంబంధించి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?ఈ ప్రశ్నలకు అధికారిక రికార్డులు, సమగ్ర విచారణ ద్వారా సమాధానాలు లభిస్తేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE





## మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హన్మకొండ, 7 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ప్రజలకు సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణానికి, జలవనరులకు కలిగే కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు అందించిన మట్టి వినాయక విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు కూడా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

## కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మండల స్థాయి ఎంపికలు వాయిదా

**హసన్‌పర్తి, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్**

అనివార్య కారణాల వల్ల నిర్వహించాల్సిన మండల స్థాయి క్రీడా ఎంపికలు వాయిదా పడినట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడల్లో 14 సంవత్సరాల లోపు, 17 సంవత్సరాల లోపు బాలబాలికల మండల స్థాయి ఎంపికలు ఈ నెల సెప్టెంబర్ 16, 17 తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి ఎంపికలు ప్రారంభమవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 16న బాలికలకు, 17న బాలురకు క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నీటి సీసా, టిఫిన్ బాక్స్, క్రీడా దుస్తులు, టీ-షర్ట్ వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు జె. శారద, జనరల్ సెక్రటరీ, శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పేర్లతో ప్రకటన విడుదలైంది.

## ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు.. 160 వినతులు





**- రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు**

**వరంగల్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించేందుకు వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 160 దరఖాస్తులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన 54, జీడబ్ల్యూఎంసీకి 40, హౌసింగ్ శాఖకు 12, డీఆర్డీవో పరిధిలో 11, ఇతర శాఖలకు సంబంధించిన 43 దరఖాస్తులు ఉన్నాయి. ప్రధానంగా రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, హౌసింగ్, డీఆర్డీవో శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వినతులు సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి, వాటిని త్వరితగతిన పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్ అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు హాజరై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ, జడ్పీ సీఈవో వసంతతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న నాగారం ప్రధాన రహదారి

- ముచ్చర్ల-నాగారం రోడ్డును కమ్మేసిన పిచ్చి మొక్కలు.. కనిపించని గార్డ్‌రైల్స్
- మలుపుల వద్ద పొంచి ఉన్న ప్రమాదం.. వాహనదారులు, సైక్లిస్టుల్లో ఆందోళన
- గ్రామ పంచాయతీ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇకనైనా స్పందించేనా?



**హసన్‌పర్తి, 7 సెప్టెంబర్ , జై భీమ్ న్యూస్ :**

హసన్‌పర్తి మండలం నాగారం గ్రామ పరిధిలోని ముచ్చర్ల నుంచి నాగారం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు, పొదలు, తీగలు ఏపుగా పెరిగి రహదారి అంచులను కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన గార్డ్‌రైల్స్ సైతం మొక్కలు, తీగల మధ్య కనిపించని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రహదారిలోని మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన స్థానికుల్లో నెలకొంది. ఈ మార్గం ద్వారా నాగారం, ముచ్చర్లతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు సైక్లిస్టులు కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. అయితే రోడ్డు పక్కన పెరిగిన పొదలు రహదారివైపు విస్తరించడంతో సైక్లిస్టులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వెనుక నుంచి వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మలుపుల వద్ద పెరిగిన చెట్లు, పొదలు ఎదురుగా వచ్చే వాహనాల దృశ్యమానతను అడ్డుకుంటున్నాయి. వాహనం దగ్గరకు వచ్చే వరకు కనిపించకపోవడం వల్ల అకస్మాత్తుగా బ్రేకులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాహనదారులు చెబుతున్నారు. పగటి సమయంలోనే ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితి రాత్రివేళల్లో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన గార్డ్‌రైల్స్ నిర్వహణ లేకపోవడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రహదారి పక్కన ఏర్పాటు చేసిన రక్షణ గార్డ్‌రైల్స్ మొక్కలతో కప్పుకుపోవడంతో వాటి ఉనికే కనిపించని పరిస్థితి ఏర్పడింది. రహదారి నిర్మాణం చేయడంతోనే బాధ్యత పూర్తికాదని, నిరంతరం రహదారిని పరిశీలిస్తూ అవసరమైన నిర్వహణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. ఈ సమస్యపై గ్రామ పంచాయతీతో పాటు రోడ్లు--భవనాల శాఖ (ఆర్‌అండ్‌బి) సంబంధిత రహదారి నిర్వహణ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి ఏ శాఖ పరిధిలో ఉందో పరిశీలించి బాధ్యత వహించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారి ఆర్ అండ్‌బి శాఖ పరిధిలో ఉంటే రహదారి భద్రతకు ఆటంకంగా ఉన్న పొదలు, చెట్ల కొమ్మలు, తీగలను తొలగించి గార్డ్‌రైల్స్‌ను శుభ్రం చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ పరిధిలోని రోడ్డు పక్క ప్రాంతాల పరిశుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు విషయంలో గ్రామ పంచాయతీ కూడా తన పరిధిలో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతను నెట్టకుండా సమన్వయంతో పనిచేయాలని ప్రజలు సూచిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని వారు పేర్కొంటున్నారు. నాగారం--ముచ్చర్ల ప్రధాన రహదారిపై పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలు, తీగలను వెంటనే తొలగించి రహదారి అంచులను స్పష్టంగా కనిపించేలా చేయాలని, గార్డ్‌రైల్స్‌ను పూర్తిగా శుభ్రం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రహదారి భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల రాకపోకలకు కీలకమైన రహదారిపై ప్రమాదకర పరిస్థితులు కొనసాగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా గ్రామ పంచాయతీ, ఆర్‌అండ్‌బి శాఖ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని ప్రమాదరహితంగా మార్చాలని నాగారం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతరలు, ఊరేగింపుల్లో పోలీసుల వ్యవహారశైలిపై ప్రత్యేక శిక్షణ

**- ఎన్. శ్వేత, ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్**

**వరంగల్, 7 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్**




పండగలు, జాతరలు, ఊరేగింపుల సందర్భంగా భారీగా జన సమూహాలు తరలివచ్చినప్పుడు ప్రజలతో పోలీసులు వ్యవహరించాల్సిన తీరుపై పోలీస్ శిక్షకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని పోలీస్ శిక్షకుల కోసం మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో నాలుగు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో కలిపి మొత్తం 43 మంది పోలీస్ శిక్షకులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పండగలు, జాతరలు, ఊరేగింపుల సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోటకు చేరుకున్నప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు, ప్రజల పట్ల పోలీసులు మర్యాదగా, సంయమనంతో వ్యవహరించే విధానంపై శిక్షణ అందిస్తున్నారు. జన సమూహాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం, విధి నిర్వహణలో అప్రమత్తత తదితర అంశాలను తరగతి గదుల్లో బోధించడంతో పాటు ప్రాక్టికల్ శిక్షణ ద్వారా వివరించనున్నారు. నాలుగు రోజుల శిక్షణ అనంతరం శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది తమ తమ జిల్లా పోలీస్ యూనిట్లలోని అధికారులు, సిబ్బందికి ఇదే తరహా శిక్షణను అందించనున్నారు. దీంతో భారీ జన సమూహాలు ఉండే పండగలు, జాతరలు, ఊరేగింపులు వంటి కార్యక్రమాల్లో పోలీసుల విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలగనుంది. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, సీటీసీ ఏసీపీ రమణబాబు, ఆర్ఐ సింహాచలం శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ సూర్యప్రసాద్‌తో పాటు పోలీస్ శిక్షణ కేంద్రానికి చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ

**మెట్‌పల్లి, 07 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:**

మెట్‌పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపండి

- హసన్‌పర్తి మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం
- డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య



**హసన్‌పర్తి, 7 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్:**

41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా హసన్‌పర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో నేత్రదాన అవగాహన కార్యక్రమం, నేత్రదాన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అని పేర్కొన్నారు. కళ్ల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, వివిధ రకాల కంటి వ్యాధులు, వాటి నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం అనేది మరణానంతరం కూడా మరొకరి జీవితానికి వెలుగునిచ్చే మహోన్నత సేవ అని తెలిపారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఏ. కృష్ణారావు మాట్లాడుతూ నేత్రదానంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంత ప్రజలకు సందేశాన్ని చేరవేయాలని సూచించారు. నేత్రదానం ద్వారా చూపును కోల్పోయిన వారికి తిరిగి చూపును అందించే అవకాశం ఉంటుందని, ఇది సమాజానికి అందించే గొప్ప సేవ అని పేర్కొన్నారు.మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ్ భార్గవ్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని, కంటి వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ మునీబ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ హసన్‌పర్తి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి (వంగర), డీపీఎంఓ దేవుసింగ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, లెక్చరర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 450 మంది విద్యార్థినులు కార్యక్రమంలో పాల్గొని నేత్రదానంపై అవగాహన పొందడంతో పాటు నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, మరణానంతరం నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు
# నోటీసులు జారీ చేసి పకడ్బందీగా విచారణ







హన్మకొండ, 7 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్: ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పకడ్బందీగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు అందించిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణకు పూర్తి అవకాశం కల్పించాలని సూచించారు. ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటరు జాబితాలోని ప్రతి వివరాన్ని నిశితంగా పరిశీలిస్తూ అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, నిబంధనల ప్రకారం అనామలీస్, నో మ్యాపింగ్ అంశాలను పరిష్కరించాలని సూచించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలోని ఓటర్లకు ఇప్పటివరకు సుమారు 75 శాతం నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. విచారణలు కూడా సజావుగా కొనసాగుతున్నాయని, దరఖాస్తుదారులు విచారణలకు హాజరుకాని సందర్భాల్లో మాత్రమే కొన్ని దరఖాస్తులు ల్యాప్స్ అవుతున్నాయని పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులకు సంబంధించి విచారణలను సకాలంలో నిర్వహిస్తున్నామని, విచారణకు హాజరుకాని వారికి రెండోసారి నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పత్రాల అప్‌లోడ్‌పై ఏఈఆర్ఓలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, సంబంధిత అంశాలపై అవగాహన కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం పత్రాల అప్‌లోడ్‌లో ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీఓ/వరంగల్ పశ్చిమ ఈఆర్ఓ వెంకటేష్, ఏఈఆర్ఓ రవీందర్ రెడ్డి,జగత్ సింగ్, అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలని
# దిష్టిబొమ్మ దహనం

ఐనవోలు, 7 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్: రిటైర్డ్ ఐపీఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకార సాంబయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున మండల కేంద్రంలో నంది సెంటర్ వద్ద అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీ వద్ద అల్లర్లు సృష్టించి ఆ దిశలో తన తల్లిని తనను అగౌరవపరుస్తూ అసభ్యకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును బర్తరఫ్ చేయాలని దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ... దళితుడు అంటే సమాజంలో తరతరాల నుండి వివక్షతకు గురవుతున్నారన్నారు.మా దళిత నాయకుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అసెంబ్లీ స్పీకర్గా ఏర్పడ్డ గడ్డం ప్రసాద్ పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై, నవీన్ కుమార్ రెడ్డిలను వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు.ప్రజాపాలనకు వస్తున్న ఆదరణ చూసి ఓరువలేక రాజకీయంగా సీఎం రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే కెసిఆర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టి టిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ జరగకుండా ఏ విధంగా అడ్డుకోవాలో వారికి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నేర్పించి ఈరోజు ప్రభుత్వానికి ,అసెంబ్లీకి, పోలీసులకు ఆటంకం కలిగే విధంగా రౌడీయిజాన్ని ప్రదర్శిస్తూ హేయమైన చర్యలకు పాల్పడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, అనుబంధ సంఘాల నాయకులు, వార్డు మెంబర్ సభ్యులు, అన్ని వర్గాల బహుజన బిడ్డలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా
# బీఆర్ఎస్ వినతిపత్రం



కమలాపూర్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశానుసారం ఐనవోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యా లయంలో 420 హామీలపై తక్కళ్లపెల్లి చందర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఎంపిడివో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తక్కళ్లపెల్లి చందర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ప్రజా సమస్యలను పరిష్కరించి, ఎన్నికల హామీల ను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల సర్పంచుల ఫోరమ్ కన్వీనర్ గడ్డం రఘువంశీ గౌడ్, సర్పంచ్ షేక్ ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, మాజీ దేవస్థాన చైర్మన్ మునిగాల సమ్మయ్య,సీనియర్ నాయకులు దుపెల్లి కొమ్మురయ్య, గుంషావాలి,అడ్డగూడి సతీష్,పుల్యాల రాజిరెడ్డి మారుపట్ల నరేష్,కట్కూరి రాజు, పిడుగు రవీందర్, కోలా సంపత్, దేవేందర్ రావు,తాటికాయల కుమార్, జన్ను రాజు,కొత్తూరి రాజు, కాటబోయిన అశోక్, దుపెల్లి రాజు, కొ త్తూరి జాన్సన్, మందపురి రాజు, చందు, రాజకుమార్, కళ్యాణ్, అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**





హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్: జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల రికార్డు ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేసి, కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయి, పూర్తయిన పనులు ఎన్ని, ఇంకా ప్రారంభం కావాల్సిన పనులు ఎన్ని అనే వివరాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు తదితర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులకు సంబంధించిన రికార్డు ప్రక్రియను పూర్తి చేసి, చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఇంకా అభివృద్ధి పనులు అవసరమైన గ్రామాలను గుర్తించాలని, ఆయా గ్రామాల స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డీఈలు రాజగోపాల్ రావు, శ్రీనివాస్ రావు, శిరీష, యుగంధర్, రామ్ దేవ్ అగర్వాల్, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# మజ్జిగ ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన

హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్: జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలోని సూక్ష్మజీవశాస్త్ర విభాగం, ఆరోగ్య సంరక్షణ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో సుబేదారి రెడ్‌క్రాస్ సొసైటీ సమీపంలో మజ్జిగ ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ప్రజలకు మజ్జిగలోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మజ్జిగ చౌకైన, పోషకమైన పానీయమని, శరీరానికి అవసరమైన నీటిని అందించడంతో పాటు జీర్ణక్రియకు సహాయపడుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసి, సమతుల్య ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు పాటించడం, తగినంత నీరు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మార్గదర్శకత్వంలో, సూక్ష్మజీవశాస్త్ర విభాగాధిపతి డా. జి. రేణుక ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అతిథి అధ్యాపకులు డా. ఎస్. సుమన్ కళ్యాణ్, కె. వైష్ణవి, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కమలాపూర్ మోడల్ స్కూల్‌లో
# విద్యార్థులకు హెచ్‌పీవీ, టీడీ టీకాలు

**- జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన**





కమలాపూర్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్: హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 మంది విద్యార్థులకు హెచ్‌పీవీ టీకాలు, 42 మంది విద్యార్థులకు టీడీ టీకాలు వేశారు. జాతీయ పోషకాహార వారోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమతుల్య పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అంశాలపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు టీకాలు అందించే ప్రక్రియ, టీకాల రికార్డుల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ, రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు టీకాలు ఎంతో కీలకమని అన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే టీకాల కార్యక్రమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. పోషకాహారం, పరిశుభ్రత, వ్యాధుల నివారణపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పాఠశాలలు, తల్లిదండ్రులు, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, ఆరోగ్య విద్యా అధికారి రవీందర్, ఆరోగ్య సహాయకులు గోవర్ధన్, బాబు, రాము, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



ఐనవోలు, 7 సెప్టెంబర్,జై భీమ్ న్యూస్: హనుమకొండ లోని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల యందు జిల్లా స్థాయి యోగాసనా పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి సెప్టెంబర్ 11,12 తేదీలలో కరీంనగర్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు 8 సంవత్సరాల నుండి పది సంవత్సరాల కేటగిరీలో రాజేందర్ అలాగే 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు కేటగిరీలో జడ మానస మరియు ఇల్లందుల హర్షవర్ధన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు వసంత్ కుమార్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు కిషన్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థా యిస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు గ్రామ ప్రథమ పౌరులు సర్పంచ్ ఉస్మాన్ పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్పర్సన్ తదితరులు అభినందించారు



## వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలులో జిల్లా ముందంజలో ఉండాలి

- గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలపై ప్రత్యేక దృష్టి
- జిల్లాలో విస్తృతంగా ఎన్సీడీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలి
- అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశాలు

హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:

వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో హనుమకొండ జిల్లాను ముందంజలో నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భిణుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాలు, మాతా శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, అసాంక్రమిక వ్యాధుల గుర్తింపు పరీక్షలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులకు నెలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ సేవలపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక సంఖ్యలో సిజేరియన్ కేసులు నమోదవుతున్న ఆసుపత్రుల్లో తరచుగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సిజేరియన్ ప్రసవాలపై ఆడిట్ నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీకాల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడంతో పాటు, అసాంక్రమిక వ్యాధుల గుర్తింపు పరీక్షలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పరిధిలో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బందితో క్షేత్రస్థాయిలో విస్తృతంగా అసాంక్రమిక వ్యాధుల గుర్తింపు పరీక్షల శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శిబిరాలను పెద్ద సంఖ్యలో నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా టీకాల అధికారి డాక్టర్ కృష్ణారావు, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు, అసాంక్రమిక వ్యాధుల అధికారి డాక్టర్ మురళి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ రజిత, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, సమగ్ర వ్యాధి నిఘా కార్యక్రమ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్‌రో, అధికారులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



- రేసోనెన్స్, రేసో మెడికాన్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపి సీజ్ చేయాలని డీఎస్ఏ డిమాండ్

హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:

ప్రభుత్వ అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రేసోనెన్స్, రేసో మెడికాన్ జూనియర్ కళాశాలలపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హనుమకొండ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చహజ్ బాజ్ పాయికి డీఎస్ఏ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాటాడుతూ.. రేసోనెన్స్, రేసో మెడికాన్ పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండా అదనపు బ్రాంచీలను నిర్వహిస్తూ విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు బ్రాంచీలకు అనుమతులు ఉన్న పేరుతో అదనంగా తొమ్మిది బ్రాంచీలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రాంచీలపై గతంలోనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి (డిఐఈఓ) పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రావణ్ ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై వచ్చిన ఫిర్యాదుల విషయంలోనూ డిఐఈఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కళాశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాలపై విచారణ జరిపి, అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అనుమతులు లేని బ్రాంచీలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్ఏ నాయకుల ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ చహజ్ బాజ్ పాయి.. ఆరోపణలపై తక్షణమే విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు తేలితే సంబంధిత కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డీఎస్ఏ నాయకులు తెలిపారు.

## తెలంగాణ భాషే మన బతుకు..

# మన అస్తిత్వం

హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:

తెలంగాణ భాష అంటే కేవలం ఒక యాస కాదని, తెలంగాణ ప్రజల బతుకు, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం, కష్టసుఖాలు, ఆత్మగౌరవం కలగలిసిన జీవన పరిమళమని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, బిఓఎస్ చైర్మన్ డా. చిర్ర రాజు గౌడ్ అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష అంటే ఊరికే నాలుగు మాటలు మాట్లాడుకునే సాధనం కాదని, భాషంటే మన బతుకు, మన చరిత్ర, మన సంస్కృతి, మన సంప్రదాయం, మన పండుగలు, మన కష్టసుఖాలు, మన నవ్వులు, మన కన్నీళ్లు, మన ఆత్మగౌరవమని అన్నారు. మనిషి మాట్లాడే మాటను వింటే అతను ఏ నేల మనిషో, ఏ సంస్కృతిలో పెరిగాడో, ఎలాంటి బతుకు చూశాడో అర్థమవుతుందని, అందుకే భాషే మన సంస్కృతికి ఊపిరి అని పేర్కొన్నారు. తెలంగాణ నేలపై పుట్టి ఇక్కడి ప్రజల బతుకుల్లో కలిసిపోయి, మన నోట్లో, మన పాటల్లో, మన సామెతల్లో, మన కథల్లో, మన జానపద గీతాల్లో తరతరాలుగా జీవిస్తున్న భాషే తెలంగాణ భాష అని డా. రాజు గౌడ్ తెలిపారు. తెలంగాణ మాటలో ప్రత్యేకమైన మజా ఉంటుందని, ఆ మాటల్లో పల్లె వాసన, పలుకుల్లో మమకారం, యాసలో తెలంగాణ మట్టి వాసన, మనిషిని దగ్గర చేసుకునే ఆప్యాయత ఉంటాయని అన్నారు. "రా బిడ్డా", "కూసో", "తిన్నవా?", "ఏం జేస్తున్నవ్?", "ఎట్లున్నవ్?" వంటి పలుకుల్లో తెలంగాణ ప్రజల ఆత్మీయత, అనుబంధం, సంస్కృతి కనిపిస్తాయని వివరించారు. తెలంగాణ మాటలో నవ్వు, చమత్కారం, పంచ్, వ్యంగ్యం మాత్రమే కాకుండా బాధ, ఆవేదన, ప్రేమ, ఆత్మగౌరవం కూడా బలంగా వ్యక్తమవుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం వెనుక గొప్ప అర్థం ఉందని ఆయన పేర్కొన్నారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాదని, ప్రజల నోటి మాటకు అక్షర రూపం ఇచ్చిన ప్రజాకవి అని కొనియాడారు. పేదోడు చెప్పే బాధ, సామాన్యుడు పడే కష్టం, సమాజంలో జరిగే అన్యాయం, తెలంగాణ మనిషి గుండెల్లోని ఆవేదనను తన రచనల ద్వారా బలంగా వినిపించిన కాళోజీ తెలంగాణ మాటకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చారని అన్నారు. అందువల్ల తెలంగాణ భాషా దినోత్సవం కేవలం ఒక పండుగగా కాకుండా మన భాషపై మనకున్న గౌరవాన్ని ప్రకటించుకునే రోజుగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ భాషను కేవలం "యాస"గా భావించి చిన్నచూపు చూడటం సరికాదని డా. రాజు గౌడ్ స్పష్టం చేశారు. మాండలికం అంటే తక్కువ భాష కాదని, ప్రజల నోట జీవించే అసలైన భాష అని అన్నారు. పుస్తకాల భాష ఒక రూపం అయితే, పల్లెల్లో, వాడల్లో, గూడెం గుడిసెల్లో, పొలాల్లో, చెరువుల వద్ద, బజార్లలో వినిపించే మాట మరో రూపమని, ఆ మాటల్లో ప్రజల నిజమైన జీవితం దాగి ఉంటుందని తెలిపారు. తెలంగాణలో ప్రాంతాన్ని బట్టి పలుకుబడి మారినా తెలంగాణ ఆత్మ మాత్రం మారదని, "మాట మారినా మట్టి మారదు.. యాస మారినా తెలంగాణ ఆత్మ మారదు" అని అన్నారు. తెలంగాణ భాషకు జానపద సాహిత్యమే గొప్ప బలమని ఆయన తెలిపారు. బతుకమ్మ పాటల్లో ఆడబిడ్డల ఆనందం, జానపద గేయాల్లో కష్టజీవుల ఊపిరి, ఒగ్గు కథల్లో వీరగాథ, బుర్రకథల్లో సామాజిక చైతన్యం, సామెతల్లో తరతరాల అనుభవం, పొడుపుకథల్లో పూర్వీకుల తెలివితేటలు దాగి ఉన్నాయని వివరించారు. పల్లెలో బతికిన మాట పాటగా, పాట కథగా, కథ తరతరాల జ్ఞాపకంగా మారిందని, తెలంగాణ జానపదం కేవలం కళ కాదని, తెలంగాణ సంస్కృతికి నడిచే జ్ఞాపకమని పేర్కొన్నారు. కాళోజీ నుంచి అనేక మంది ప్రజాకవులు, జానపద కళాకారులు, రచయితలు, ఆధునిక సాహితీవేత్తల వరకు తెలంగాణ జీవితాన్ని తెలంగాణ మాటలోనే పలికించారని డా. రాజు గౌడ్ అన్నారు. తెలంగాణ భాషలోని సరళత, హాస్యం, చమత్కారం, వ్యంగ్యం, బాధ, తిరుగుబాటు, ఆత్మగౌరవం సాహిత్యంలోకి వచ్చినప్పుడే తెలంగాణ ప్రజల జీవితం సంపూర్ణంగా ప్రతిబింబిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ పాట, కవిత, యాస ప్రజల్లో ఆత్మగౌరవాన్ని రగిలించాయని ఆయన అన్నారు. తెలంగాణ పాట పల్లె నుంచి పట్నం వరకు మోగిందని, ఒక పాట వేలాది గుండెల్లో జ్వాల రేపిందని, ఒక కవిత లక్షల మందిలో ఆత్మగౌరవాన్ని పెంచిందని పేర్కొన్నారు. "మన భాష -- మన బతుకు, మన యాస -- మన గౌరవం, మన సంస్కృతి -- మన అస్తిత్వం" అనే భావన తెలంగాణ ఉద్యమానికి బలమైన స్ఫూర్తినిచ్చిందన్నారు. తెలంగాణ మనిషి తన మాటను గర్వంగా మాట్లాడుకోవడం ప్రారంభించినప్పుడే తన అస్తిత్వాన్ని బలంగా ప్రకటించుకున్నాడని అన్నారు.

కాలం మారుతున్నా, టెక్నాలజీ, సోషల్ మీడియా విస్తరి స్తున్నా కొత్త పదాలు భాషలోకి రావడం సహజమేనని, అయితే ఆధునికతను స్వీకరిస్తూనే తాతలు, అవ్వలు ఉపయోగిం చిన తెలంగాణ పదాలను, సామెతలను, జానపద పాటలను, కథలను మరచిపోకూడదని సూచించారు. పూర్వీకుల మాటలు భావితరాలకు తెలియకపోతే కొన్ని పదాలు మాత్రమే మాయమవడం కాదని, ఒక జీవన విధానం, ఒక సంస్కృతి, ఒక చరిత్ర కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే పెద్దలు మాట్లాడే మాటలను పిల్లలు వినాలని, సామెతలు, జానపద పాటలు, కథలను నేర్చుకోవాలని, వాటిని రికార్డు చేసి డిజిటల్ రూపంలో భద్రపరచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో తెలంగాణ భాష, సాహిత్యం, జానపద కళలపై విస్తృతంగా చర్చలు, కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యువత ప్రపంచంలోని ఎన్ని భాషలు నేర్చుకున్నా, ఎక్కడికి వెళ్లినా తల్లి పలికిన మాటను మాత్రం మర్చిపోవద్దని డా. రాజు గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ మాట మాట్లాడితే తక్కువవారు కాదని, తెలంగాణ యాస మాట్లాడితే వెనుకబడినవారు కాదని, తన భాషను సిగ్గుపడకుండా గర్వంగా మాట్లాడగలిగినవారే తమ మూలాలను, సంస్కృతిని గౌరవించినవారని అన్నారు. మన భాష మన అస్తిత్వానికి అద్దమని, మన పూర్వీకులు ఎలా బతికారో, మన సంస్కృతి ఎలా రూపుదిద్దుకుందో, మన పండుగలు ఎలా పుట్టాయో, మన కష్టసుఖాలు ఎలా సాగాయో చెప్పేది మన భాషేనని పేర్కొన్నారు. తెలంగాణ భాషను గౌరవించడం అంటే కేవలం ఒక యాసను గౌరవించడం కాదని, తెలంగాణ మనిషి బతుకును, రైతును, కూలీని, కళాకారుడిని, పల్లెను, జానపదాన్ని, చరిత్రను, ఆత్మగౌరవాన్ని గౌరవించడమేనని డా. చిర్ర రాజు గౌడ్ అన్నారు. తెలంగాణ భాషలో తెలంగాణ నేల, ప్రజల చెమట, కన్నీరు, నవ్వు, బతుకు, పోరాటం, ఆత్మగౌరవం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఒకరోజు జరుపుకుని మర్చిపోకుండా ప్రతిరోజూ మన ఇంట్లో తెలంగాణ మాట వినిపించాలని, మన పిల్లల నోట తెలంగాణ పలుకు వినిపించాలని, మన పాటల్లో తెలంగాణ యాస మోగాలని, మన సాహిత్యంలో తెలంగాణ బతుకు కనిపించాలని, డిజిటల్ ప్రపంచంలోనూ తెలంగాణ భాషకు సముచిత స్థానం కల్పించాలని పిలుపునిచ్చారు. "మన మాటే మన బలం.. మన యాసే మన గౌరవం.. మన భాషే మన అస్తిత్వం. తెలంగాణ భాషను ప్రేమిద్దాం.. తెలంగాణ యాసను గౌరవిద్దాం.. తెలంగాణ జానపదాన్ని కాపాడుదాం.. తెలంగాణ సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్దాం.. మన తల్లి మాటను భావితరాలకు అందిద్దాం" అని డా. చిర్ర రాజు గౌడ్ పిలుపునిచ్చారు. జై తెలంగాణ.. జై తెలంగాణ భాష.. జై తెలుగు భాష.. తెలంగాణ భాష చిరంజీవి కావాలి.. తెలంగాణ యాస తరతరాల పాటు మోగాలి అని ఆకాంక్షించారు.




# కేయూ పార్ట్‌టైమ్ అధ్యాపకుడికి షోకాజ్ నోటీసు

- పలు తీవ్రమైన ఆరోపణలపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని రిజిస్ట్రార్ ఆదేశం

వరంగల్, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:

కాకతీయ విశ్వవిద్యాలయం శారీరక విద్యా విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ సోల్తీ కిరణ్ కుమార్ గౌడ్‌పై వచ్చిన పలు తీవ్రమైన ఫిర్యాదుల నేపథ్యంలో కేయూ రిజిస్ట్రార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తగిన ఆధారాలతో కూడిన రాతపూర్వక వివరణను ఏడు రోజుల్లోగా సమర్పించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు. పార్ట్‌టైమ్ అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మారుస్తామని నమ్మించి సుమారు 12 నుంచి 13 మంది పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.50 వేల చొప్పున వసూలు చేశారనే ఆరోపణలు నోటీసులో ఉన్నాయి. అలాగే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డులో ఖో-ఖో కోచ్‌గా 2014-2019, 2019-2026 కాలాల్లో విధులు నిర్వహించకుండానే బిల్లులు క్లెయిమ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలను కూడా ప్రస్తావించారు. అవసరమైన అర్హతలు, నోటిఫికేషన్ లేదా డిపార్ట్‌మెంటల్ కమిటీ సిఫార్సులు లేకుండానే ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా చేరారనే ఆరోపణలు, స్పోర్ట్స్ బోర్డుకు సంబంధించిన కోచింగ్ క్యాంప్ నిధులను దుర్వినియోగం చేశారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అంతేకాకుండా సమర్థ అధికార యంత్రాంగం నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసి) పొందకుండానే అన్నామలై యూనివర్సిటీలో పీహెచ్‌డీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి ముందస్తు అనుమతి లేకుండా

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి, అనంతరం కూడా కేయూలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా కొనసాగారనే అంశాన్ని నోటీసులో పేర్కొ న్నారు. ఇదే సమయంలో పార్ట్‌టైమ్ అధ్యా పకుడిగా పనిచేస్తూనే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పాల్గొంటున్నారని, విధులకు సక్రమంగా హాజరు కాకపోయినా హాజరు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారనే ఫిర్యాదు లు కూడా అందినట్లు నోటీసులో పేర్కొ న్నారు. ప్రిన్సిపాల్ గైర్హాజరుగా నమోదు చేసిన సందర్భాల్లోనూ హాజరు రిజిస్టర్లలో తానే సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలపై కూడా వివరణ కోరా రు. ఈ నేపథ్యంలో తనపై వచ్చిన ప్రతి ఆరోపణకు సంబంధిం చి తగిన ఆధారాలతో కూడిన వివరణను నిర్ణీత ఏడు రోజుల గడువులోగా సమర్పిం చాలని రిజిస్ట్రార్ ఆదేశించారు. గడువులో వివరణ సమర్పించకపోతే అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని విశ్వవిద్యాలయ వర్గా ల్లో చర్చ జరుగుతోంది. అయితే నోటీసులో పేర్కొన్న అంశాలు ఆరోపణలు మాత్రమే నని, వాటి పై పూర్తి విచారణ అనంతరం వాస్తవాలు నిర్ధారణ కావాల్సి ఉంటుంది.



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, WARANGAL – 506 009
Telangana, INDIA

No. 849/A2/KU/2026 Date : 03/09/2026

SHOW CAUSE NOTICE

Sub: Establishment – Temporary Teachers – Dr.S.Kiran Kumar Goud, Part-time Teacher in Physical Education – Complaint received on misuse of position and other related issues – Called for explanation – Show Cause Notice – Issued.

Ref: Complaint dated 06/08/2026 received against Dr.S.Kiran Kumar Goud.

-o0o-

A complaint has been received to the undersigned against Dr.S.Kiran Kumar Goud, Part-time Teacher in Physical Education, Kakatiya University wherein, the following allegations are made (copy enclosed):

i. He collected Rs.50,000/- from each Part-time teacher from about 12 to13 teachers by assuring them that their services will be converted to contractual teachers.
ii. He Claimed bill as kho-kho Coach of University Sports Board from 2014-2019, 2019-2026 without actually attending those duties.
iii. He joined as part-time teacher in Physical Education without required qualifications and any notification, Departmental Committee recommendations.
iv. He misappropriated coaching camp funds of the Sports Board.
v. He joined Ph.D. in Annamalai University without obtaining a No objection Certificate from the competent authority.
vi. He filed nomination as an independent candidate from Parkal Assembly constituency in 2023 Telangana Legislative Assembly elections without permission and later continued as Part-time teacher in KU.
vii. He engaged in real estate business while working as part-time teacher in KU, being irregular to his duties and signed on the absence marked by the Principal in the attendance registers of the office.

Therefore, Dr.S.Kiran Kumar Goud is hereby informed to submit his explanation within 7 days on the said allegations with valid supporting documents in this regard.

REGISTRAR

To
Dr. S.Kiran Kumar Goud
Part-time teacher in Physical Education
University College of Physical Education
Kakatiya University
(Through the I/c Principal, UCPE, KU.)

Copy to: -
1. The I/c Principal, University College of Physical Education, KU.
2. The Secretary to the Vice-Chancellor, KU.
3. The P.A. to Registrar, KU.
4. The Stack file.

Scanned with CamScanner





## మహిళను తప్పించబోయి బైక్‌ను ఢీకొట్టి చెట్టుకు దూసుకెళ్లిన కారు

**- మహిళకు, బైకర్‌కు గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**కమలాపూర్, సెప్టెంబర్ 7,జై భీమ్ క్రైమ్ న్యూస్:**
అంబాల గ్రామంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న మహిళను తప్పించబోయిన ఆల్టో కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, అనంతరం రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొని ఆగిపోయింది. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికుల వివరాల ప్రకారం.. అంబాల గ్రామం నుంచి కమలాపూర్ వైపు వెళ్తున్న ఆల్టో కారు మార్గమధ్యలో రోడ్డుపై వెళ్తున్న మహిళను తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించిన సమయంలో అదుపుతప్పింది. దీంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో మహిళకు తలకు గాయాలు కాగా, ద్విచక్ర వాహనదారుడి కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న కమలాపూర్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్ఐ దిలీప్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, వాహనాల పరిస్థితి తదితర అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు అనుచిత వాక్యాలు



**- దళితులంటే ఎందుకు బిఆర్ఎస్ పార్టీకి చిన్న చూపు**
**- స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్సీ తాతా మధుపై ఫిర్యాదు**

**హనుమకొండ సెప్టెంబర్ 7,జై భీమ్ క్రైమ్ న్యూస్:**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు ఫిర్యాదు చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత వ్యాఖ్యలపై విచా రణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించప రిచేలా మాట్లాడి అవమానించడం అంటే రాజ్యాంగా న్ని,శాసనసభను, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానిం చడమేనని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీకి, బిఆర్ఎస్ నాయకులకు దళితులు అంటే ఎందుకంత చులకన ప్రశ్నించారు.కేసిఆర్ సూచనలతోనే తీవ్ర పదజాలంతో అవమానించారని మండిపడ్డారు. వెంటనే కేసి ఆర్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తెలంగాణ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం విష్ణు ప్రసాద్, పోలేపాక బుచ్చిరెడ్డి,మహ మ్మద్ పాషా,మహమ్మద్ రఫీ,నాయిని లక్ష్మారెడ్డి, అద్దంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 'పోలీస్ జాగృతి కళా బృందం'

# అవగాహన కార్యక్రమం



**హసన్‌పర్తి, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:**
ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించడంతో పాటు నేరాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో 'పోలీస్ జాగృతి కళా బృందం' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ రవి, గ్రామ పోలీసు అధికారి వై. ప్రకాష్తో పాటు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులు ఆటలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివిధ నేరాలు, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మహిళల భద్రత, షీ టీమ్స్ సేవలు, అత్యవసర సమయంలో డయల్ 100/112 వినియోగం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వేధింపులు, రోడ్డు భద్రతా నియమాలు, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ మాట్లాడుతూ.. సాంకేతికత రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించవద్దని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ విజ్ఞప్తి చేశారు. పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించిన ఆటలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలకు నాగారం గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### దళిత స్పీకర్‌ను దుర్భాషలాడిన

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ క్షమాపణ చెప్పాలి

**దళితులంటే బీఆర్ఎస్‌కు ఎందుకంత చిన్నచూపు?**
**దళితుల జోలికి వస్తే సహించేది లేదు: మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, 7 సెప్టెంబర్, జై భీమ్ క్రైమ్ న్యూస్ :**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను తీవ్ర పదజాలంతో దూషించి అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే తెలంగాణ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఆయన కోరారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాదాసి శ్రీధర్ మాట్లాడారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం అంటే కేవలం స్పీకర్‌ను అవమానించడం మాత్రమే కాదని, రాజ్యాంగాన్ని, శాసనసభను, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు దళితులంటే ఎందుకంత చిన్నచూపు అని శ్రీధర్ ప్రశ్నించారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించాలని, తాతా మధుతో దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. దళిత నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని శ్రీధర్ హెచ్చరించారు. తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పకపోతే బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని, దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, వార్డు సభ్యుడు బయ్యా కుమారస్వామి, ఏఎంసీ డైరెక్టర్ కాడబోయిన రమేష్, నియోజకవర్గ బీసీ సెల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, గ్రామ అధ్యక్షులు తాళ్ల కిరణ్, ఎలగొండ లింగమూర్తి, మాజీ సభ్యుడు కాడబోయిన రవి, యూత్ నాయకులు కాడబోయిన రాజకుమార్, మహమ్మద్ కరీం, షరీఫ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, మొగిలి, బయ్యా సురేష్, ఎలగొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



### పీఆర్సీ ప్రకటించే వరకు

## ఉద్యమం ఆగదు

**మాగనూర్ , 7 సెప్టెంబర్, జై భీమ్ క్రైమ్ న్యూస్ :**
ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమంఆగదని టీజీఈజేఏసీ నారాయణపేట జిల్లా చైర్మన్ నరసింహారెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాగనూరులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను దశలవారీగా చెల్లించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే ఉద్యమం అవసరం ఉండదని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు. తాము ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఉద్యమం చేయడం లేదని, ఉద్యోగుల రాజ్యాంగబద్ధమైన హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే పోరాడుతున్నామని నరసింహారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాగనూరు తహసీల్దార్ రెహమాన్, ఎంపీడీవో శ్రీనివాసులు, జేఏసీ నారాయణపేట జిల్లా కో-కన్వీనర్లు దామోదర్, వెంకటస్వామి, రాంగోపాల్, పరంధాములు, మక్తల్ చైర్మన్ మునావర్ అలీ, మాగనూరు మండల పంచాయతీ కార్యదర్శు లు తిమ్మప్ప, నరసింహారెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో

## అంతర్గత హ్యాకథాన్-2026

**- 17 విద్యార్థి బృందాల పాల్గొనడం.. తదుపరి దశకు ఐదు బృందాల ఎంపిక**



**హన్మకొండ, 7 సెప్టెంబర్, జై భీమ్ క్రైమ్ న్యూస్ :**
కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కేయూ సెట్)లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) కార్యక్రమంలో భాగంగా అంతర్గత హ్యాకథాన్-2026ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17 విద్యార్థి బృందాలు చురుకుగా పాల్గొని, వివిధ వాస్తవ సమస్యలకు వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, బృంద స్ఫూర్తి, ఆవిష్కరణ దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే హ్యాకథాన్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, ఆలోచనలను జ్యూరీ సభ్యుల ముందు వివరించి, వాటి సాధ్యాసాధ్యాలను ప్రదర్శించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా తదుపరి దశలో జరిగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు ఐదు ఉత్తమ విద్యార్థి బృందాలను ఎంపిక చేయనున్నారు. జ్యూరీ సభ్యులు డా. చ. రాధిక, డా. ఎం.డి. అసిమ్ ఇక్బాల్, డా. వి. మహేందర్, డా. వి. సుమలత విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, వాటి పనితీరు, ఆలోచనా విధానం, సాంకేతిక పరిష్కారాలను సమీక్షించారు. అనంతరం విద్యార్థులకు విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ మాట్లాడుతూ హ్యాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు ఇలాంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాల్లో, రాబోయే హ్యాకథాన్‌లలో మరింత చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని ప్రోత్సహించారు. హ్యాకథాన్ కోఆర్డినేటర్ డా. సలోని ఫాతిమా, ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్లు ఫరీన్ ఫాతిమా, కె. సాయి మనీష్, డి. భాగ్యలక్ష్మి, డి. ప్రియాంకతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజల సమస్యలకు వేదికగా ప్రజావాణి

**- హసన్‌పర్తి మండలంలో 12 దరఖాస్తుల స్వీకరణ**
**- 20 మంది మండల స్థాయి అధికారులు హాజరు**

**హసన్‌పర్తి, 7 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్ :**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం హసన్‌పర్తి మండల కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 20 మంది మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మొత్తం 12 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. స్వీకరించిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి 6, జిడబ్ల్యూఎంసికి 1, విద్యుత్ శాఖకు 1, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 4 దరఖాస్తులు ఉన్నాయి. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తోంది. ప్రజల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఈశ్వర్ సాయిని ఎందుకు

## అరెస్టు చేయలె?






**- పోలీసులను ప్రశ్నించిన మాధురి రాథోడ్..!**

**హైదరాబాద్, సెప్టెబర్ 07, జై భీమ్ న్యూస్ :**
ఫోక్ డాన్సర్ మాధురి రాథోడ్ మరోసారి పోలీసుల తీరుపై మండిపడింది. ఫిర్యాదు చేసి16 రోజులైనా ఈశ్వర్ సాయిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని నార్సింగి పోలీసులను ఆమె ప్రశ్నించింది. ఈమేరుకు సోమవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మరోసారి స్టేట్‌మెంట్ ఇచ్చింది మాధురి. దాంతో.. 24 గంటల్లో ఈశ్వర్ సాయిని అరెస్టు చేస్తామంటూ ఆమెతో పోలీసులు చెప్పారు.జానపద గీతాల్లో సూపర్ డ్యాన్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న మాధురి రాథోడ్ తనకు న్యాయం చేయాలని మరోసారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్ సాయి తనను పెళ్లి పేరుతో మోసం చేశాడని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆమె పోలీసులను నిలదీసింది. కంప్లైంట్ ఇచ్చి 16 రోజులైనా అతడిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. మాధురి మరోసారి స్టేట్‌మెంట్ ఇవ్వడంతో 24 గంటల్లో ఈశ్వర్ సాయిని అరెస్టు చేస్తామంటూ ఆమెతో పోలీసులు చెప్పారు. అంతేకాదుఈశ్వర్ సాయి, అతడి భార్య శరణ్య, సంధ్యా రాణిపై నార్సింగి పోలీసులు మరో కేసు నమోదు చేయనున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE




## వరల్డ్‌కప్ సన్నాహకాల్లో ఇంగ్లండ్.. మాజీ కెప్టెన్‌కు కీలక బాధ్యతలు.. !

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ఇటీవల టెస్టు జట్టుకు కొత్త కోచ్ నియామం చేపట్టిన ఇంగ్లండ్ వేల్స్ బోర్డు మరో కీలక నిర్ణయం తీసుకుంది. వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా మాజీ ఆటగాడైన కెవిన్ పీటర్సన్‌కు మెంటర్‌గా బాధ్యతలు అప్పగించింది ఈసీబీ. తమ వైట్ బాల్ జట్టుకు పీటర్సన్ స్పెషలిస్ట్ మెంటర్‌గా కొనసాగుతుడని వెల్లడించింది. 12 ఏళ్ల క్రితం అనూహ్య పరిణామాల మధ్య అంతతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఈ వెటరన్ మళ్లీ జాతీయ జట్టుకు సేవలందించనున్నాడు.వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కోసం సన్నద్ధమవుతున్న ఇంగ్లండ్‌కు కెవిన్ పీటర్సన్ కీలక సేవలు అందించనున్నాడు. మాజీ కెప్టెన్ అయిన పీటర్సన్ వన్డే, టీ20 జట్లకు స్పెషలిస్ట్ మెంటర్‌గా వ్యవహరించనున్నాడు. సోమవారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అతడికి ఈ బాధ్యతలు అప్పగించింది. దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వన్డే వరల్డ్‌కప్‌లో పీటర్సన్ సేవలు ఇంగ్లండ్‌కు కీలకం అవుతాయని బోర్డు వెల్లడించింది.'చిన్నప్పుడు దక్షిణాఫ్రికాలో పెరిగినందుకు పీటర్సన్‌కు అక్కడి వాతావరణం బాగా తెలుసు. అందుకని వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ సన్నా హకాల్లో భాగంగానే అతడిని ఇంగ్లండ్ జట్టుకు స్పెషలిస్ట్ మెంటర్‌గా నియమించాం' అని సోమవారం ఈసీబీ పేర్కొంది.

**ఐపీఎల్‌లో అనుభవం**

వైట్‌బాల్ కోచ్ బెండన్ మెక్‌కల్లమ్‌తో కలిసి సహాయ బృందంలో ఒకడిగా కొనసాగనున్నాడీ దిగ్గజం. స్వదేశంలో శ్రీలంకతో మూడేసి వన్డే, టీ20 సిరీస్‌తో పీటర్సన్ తొలి పరీక్ష ఎదుర్కోనున్నాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జటుటకు మెంటర్‌గా పనిచేసిన అనుభవం పీటర్సన్‌కు ఉంది. అంతేకాదు 2023లో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ సమయంలో ఇంగ్లండ్ ఆటగాళ్లకు సూచనలు ఇచ్చాడీ మాజీ సారథి. వైట్‌బాల్ క్రికెట్‌పై అతడికున్న పట్టు, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని స్పెషలిస్ట్ మెంటర్‌గా తీసుకుంది.

## పాకిస్థాన్ క్రికెట్‌లో ఫిక్సింగ్ దుమారం..!




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

పాకిస్థాన్ క్రికెట్‌లో మరో దుమారం రేగింది. లార్డ్స్ టెస్టులో ఘోర పరాజయం, ఆపై ఏడుగురు ఆటగాళ్లపై వేటు.. తదనంతర పరిణామాలతో ఇప్పటికే అప్రతిష్టపాలైన పాక్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు వస్తున్నాయి. లార్డ్స్‌లో ఓటమికి క్రికెటర్ల వైఫల్యంతో పాటు... ఫిక్సింగ్ కోణం కూడా ఉందని మీడియాలో కథనాలు వ్యాపిస్తున్నాయి. దాంతో, పాక్ బోర్డు సత్వరమే విచారణకు ఆదేశించింది. ఆటగాళ్లపై క్రమశిక్షణపరంగా.. అంతర్గత విచారణ జరుపుతున్నామని సోమవారం పీసీబీ మీడియా ప్రతినిధి వెల్లడించాడు.ఇంగ్లండ్ పర్యటనలో చెత్త ప్రదర్శనతో సిరీస్ కోల్పోయిన పాకిస్థాన్ జట్టు ఇప్పుడు ఫిక్?సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోంది. లార్డ్స్ టెస్టు ఓటమి అనంతరం ఏడుగురు ఆటగాళ్లు, ఇద్దరు కోచ్‌లను స్వదేశం పంపిన పాక్ బోర్డు అంతర్గత విచారణకు ఆదేశించింది. క్రికెటర్లపై క్రమశిక్షణ పరమైన విచారణ జరుగుతోందని పీసీబీ మీడియా ప్రతినిధి అమిర్ మిర్ వెల్లడించాడు.'ఆటగాళ్ల క్రమశిక్షణపై మీడియాలో వస్తున్న కథనాలను కూడా పరిగణనలోకి తీసుకొని విచారణ చేస్తున్నట్టు ఆయన తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనలో పాక్ ఆటాగాళ్ల క్రమశిక్షణ, ప్రవర్తన గురించి మీడియాలో కథనాలు రావడంతో విచారణకు ఆదేశించాం. ఈ విషయాలను అంతర్గతంగా సమీక్షిస్తాం. పీసీబీ ప్రమాణాలు, నియమనిబంధనల మేరకు విచారణ కొనసాగుతుంది. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, కథనాలను విశ్వసించవద్దని కోరుతున్నాం. ప్రస్తుతానికైతే పీసీబీ ఈ వ్యవహారంపై ఏ కామెంట్ చేయదలచుకోలేదు. అభిమానులు, వాటాదారులు అందరూ పీసీబీ నుంచి అధికారికంగా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలి' అని అమిర్ మిర్ పేర్కొన్నాడు.

**ఏడుగురు ఔట్**

లార్డ్స్ టెస్టులో ఓటమి అనంతరం రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘా, అలీ ఉస్మాన్, అమీర్ జమాల్, అవైస్ జఫార్, ఖుర్రం షెహజాద్.. ఈ ఏడుగురిని స్క్వాడ్ నుంచి తప్పించింది పాక్ బోర్డు. సయీం అయూబ్‌తో పాటు ఐదుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు అరాఫత్ మిన్హాస్, మొహమ్మద్ ఇమ్రాన్, సాద్ బైగ్, ఇమ్రాన్ రంధవా, రజుల్లాహ్‌లు చివరి టెస్టుకోసం స్క్వాడ్‌తో కలువనున్నారు. నామమాత్రమైన మూడో టెస్టు సెప్టెంబర్ 9న బర్మింగ్‌హమ్‌లో జరుగనుంది.

# పాకిస్థాన్ కెప్టెన్‌కు షాక్..!

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

మహిళల ఆసియా కప్‌లో భారత జట్టు దెబ్బకు చిత్తుగా ఓడిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. పాక్ కెప్టెన్ ఫాతిమా సనాకు అంతర్జాతీయ క్రికెట్ మండలి మ్యాచ్ ఫీజులో కోత విధించింది. టీమిండియాతో మ్యాచ్‌లో ఐసీసీ నియమావళిని సనా ఉల్లంఘించడమే అందుకు కారణం. సెప్టెంబర్ 5 శనివారం భారత జట్టు ఓపెనర్ షఫాలీ వర్మను ఔట్ చేసిన ఆమె.. ఆవేశంగా పెవిలియన్ అదుగో అంటూ చేతితో సంజ్ఞ చేసింది. దాంతో.. ఐసీసీ సనాకు శిక్ష వేసింది.దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో 55కే ఆలౌటైన పాకిస్థాన్‌కు ఐసీసీ షాకిచ్చింది. భారత జట్టుతో మ్యాచ్‌లో హద్దు మీరి ప్రవర్తించిన పాక్ కెప్టెన్ ఫాతిమా సనాకు జరిమానా విధించింది. సెప్టెంబర్ 5 శనివారం టీమిండియాతో మ్యాచ్‌లో ఐసీసీ నియమ నిబంధనలను ఆమె ఉల్లంఘించింది. ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన ఓపెనర్ షఫాలీ వర్మను రిటర్న్ క్యాచ్‌తో ఔట్ చేసిన అనంతరం.. ఫాతిమా నోరు పారేసుకుంది. షఫాలీ వైపు కోపంగా చూస్తూ.. అదిగో పెవిలియన్ అటు అనే అర్థం వచ్చేలా చేతితో సంజ్ఞ చేసింది. భారత ఓపెనర్‌ను రెచ్చగొట్టేలా ఆమె ప్రవర్తించిన తీరును మ్యాచ్ రిఫరీ సుప్రియా రాణి దాస్ తీవ్రంగా పరిగణించింది.

పాక్ కెప్టెన్ ఆర్టికల్ 2.5ను ఉల్లంఘించినట్టు గుర్తించిన రిఫరీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. మ్యాచ్ అనంతరం ఫాతిమాను విచారణకు పిలవగా.. ఆమె తన నేరాన్ని అంగీకరించింది. దాంతో, మ మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది రిఫరీ. గత 24 నెలల్లో తను ఐసీసీ కోడ్‌ను అతిక్రమించడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఆగస్టులో ఐర్లాండ్‌పై ఐసీసీ కోడ్ పాటించనందుకు ఫాతిమాకు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది




ఐసీసీ. ఈసారి టీమిండియాపై దురుసుగా ప్రవర్తించినందుకు పాక్ సారథికి ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది రిఫరీ. దాయాదుల మధ్య జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో భారత జట్టు 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. తొలుత శ్రీ చరణి(3-7), ప్రేమా రావత్(3-9)లు తిప్పేయగా పాక్ 55 పరుగులకే కుప్పకూలింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా 8.4 ఓవర్లలోనే ఛేధించింది.

# ఎట్టకేలకు ఈస్ట్ జోన్ ఆలౌట్..!



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్(270) రికార్డు ద్వి శతకంతో రెచ్చిపోయాడు. తొలి రోజే సెంచరీతో జట్టుకు భారీ స్కోరందించిన ఇషాన్.. రెండో రోజూ విధ్వంసాన్ని కొనసాగించాడు. కుమార కుషగ్ర (1 01)తో రెండొందలకుపైగా భాగస్వామ్యం నెలకొల్పాడు. ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), శిఖర్ మోహన్ (85)లు కూడా దంచేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ 708 పరుగలు వద్ద ఆలౌటైంది.దులీప్ ట్రోఫీ టైటిల్ పోరులో ఈస్ట్ జోన్ జట్టు భారీ స్కోర్ కొట్టింది. తొలిరోజే సౌత్ జోన్ బౌలర్లను వణికిస్తూ ఇషాన్ కిషన్(270: 334 బంతుల్లో 30 ఫోర్లు, 7 సిక్సర్లు) మరి ఒత భయపెట్టాడు. తొలి రోజే సెంచరీతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పదోసారి మూడంకెల స్కోరందుకున్న ఇషాన్..

రెండో రోజూ రెచ్చిపోయాడు. ఓవర్ నైట్ స్కోర్ 385/4తో ఆట మొదలెట్టిన జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు.సౌత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేసిన ఈ చిచ్చరపిడుగు.. కుమార కుషగ్ర (101)తో కలిసి స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే దులీప్ ట్రోఫీ ఫైనల్లో డబుల్ సెంచరీ సాధించాడు ఇషాన్. తద్వారా టైటిల్ పోరులో ద్విశ తకం బాదిన ఐదో ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు.

**తొలిరోజు 385/4**

చిదంబరం స్టేడియంలో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ చెలరేగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జట్టుకు ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), వైభవ్ సూర్య వంశీ (44)లు శుభారంభమిచ్చారు. సిరాజ్, మిలింద్ వంటి బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న వైభవ్ తొలి వికెట్‌కు వంద రన్స్ జోడించాడు. వైభవ్ అర్ధ శతకం చేజార్చుకోగా.. ఈశ్వరన్ ఫిఫ్టీతో మెరిశాడు. ఆపై శిఖర్ మోహన్(85) ధనా ధన్ ఆడాడు. లంచ్ తర్వాత నుంచి ఇషాన్, కుషగ్రలు సౌత్ బౌలర్లను విసి గిస్తూ క్రీజులో పాతుకుపోగా తొలి రోజు ఆట ముగిసే సరికి ఈస్ట్ 4 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

# టెస్టు స్క్వాడ్‌లో టీ20 సంచలనం..!

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ఇటీవల ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న మార్నస్ లబూషేన్‌కు మరో అవకాశం దక్కింది. స్వదేశంలో బంగ్లాదేశ్‌పై తీవ్రంగా నిరాశపరిచిన అతడిపై వేటు వేయాలనే డిమాండ్లు వస్తున్నా సరే సెలెక్టర్లు నమ్మకం ఉంచారు. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు లబూషేన్‌ను తీసుకున్నారు. అలానే.. ఓపెనర్‌గా మాథ్యూ రెన్‌షా చోటు దక్కించుకోగా.. టీ20ల్లో మెరుస్తున్న కూపర్ కొన్నొల్లీకి అవకాశం లభించింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(ఔజ 2025-27)లో మరో కీలకమైన సిరీస్ కోసం ఆస్ట్రేలియా స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్ విజేత దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌లకు పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. 2018 తర్వాత తొలిసారి సఫారీ గడ్డపై పర్యటించనున్న ఆసీస్ ఇన్నింగ్స్‌ను ట్రావిస్ హెడ్‌కు జతగా మాథ్యూ రెన్‌షా ఆరంభించే అవకాశముంది. ఆశ్చర్యంగా మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ వేటు తప్పించుకున్నాడు.స్వదేశంలో ఇటీవల బంగ్లాదేశ్‌పై మూడు ఇన్నింగ్స్‌లో 1, 13, 4 పరుగులతో విమర్శలపాలైన అతడికి చివరి అవకాశంగా స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. గత మూడేళ్లుగా.. 41 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క శతకం కూడా చేయని లబూషేన్ సఫారీలపై రాణిస్తే సరి. లేదంటే.. అతడి కెరీర్ ప్రమాదంలో పడినట్టే.

**రెండో స్పిన్నర్..**



టీ20ల్లో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతున్న కూపర్ కొన్నొల్లీని టెస్టులకు సిద్ధం చేయాలనుకుంటున్న ఆస్ట్రేలియా క్రికెట్ అతడిని సఫారీ సిరీస్‌కు ఎంపిక చేసింది. ఇక బౌలింగ్ యూనిట్‌లో పెద్దగా మార్పులేమీ చేయలేదు సెలెక్టర్లు. కమిన్స్ నేతృత్వంలోని పేస్ దళంలో స్టార్క్, బొలాండ్, నాసిర్, హేజిల్‌వుడ్ ఉండగా.. లియాన్‌కు తోడుగా కుహ్నేమన్ రెండో స్పిన్నర్‌గా స్క్వాడ్‌లో స్థానం సాధించాడు. డబ్ల్యూటీసీలో కీలకమైన మూడు టెస్టుల సిరీస్ కోసం ఆస్ట్రేలియా అక్టోబర్‌లో దక్షిణాఫ్రికా వెళ్లనుంది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో అక్టోబర్ 9వ తేదీన మొదటి మ్యాచ్‌తో సిరీస్ మొదలవ్వనుంది. అక్టోబర్ 18న రెండో మ్యాచ్, 27న మూడో టెస్టులో సఫారీలతో కమిన్స్ సారథ్యంలోని ఆసీస్ తలపడనుంది.

**ఆస్ట్రేలియా స్క్వాడ్ :**

మాథ్యూ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నేమన్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్, కూపర్ కొన్నొల్లీ, కామెరూన్ గ్రీన్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), ప్యాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్, స్కాట్ బొలాండ్, మైఖేల్ నాసిర్, లియాన్.

# నెల ఉల్లిపాయ తినకపోతే ఎలాంటి మార్పులు వస్తాయో తెల్సా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదనేది మన తెలుగులో ఎప్పట్నుంచో వింటున్న సామెత. ఉల్లిపాయ అనేది ప్రపంచవ్యాప్తంగా వంటల్లో సాధారణంగా ఉపయోగించే ఒక కూరగాయ. బర్గర్ల నుండి ఫ్రైస్ వరకు ప్రతిదానికీ రుచి కావాలంటే ఉల్లి ఉండాల్సిందే. ఇక బయట బజ్జీలు, గారెలు ఏం తిన్నా.. పక్క టచ్చింగ్ కోసం పచ్చి ఉల్లి ఉండాల్సిందే. అయితే కొందరికి దీని రుచి నచ్చకపోవచ్చు. పచ్చి ఉల్లిని తిన్నాక నోటి దుర్వాసన రావడానికి కూడా ఇందుకు కారణం కావొచ్చు. మీరు 1 నెల ఉల్లిపాయలు తినకపోతే ఏమి జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం పదండి. ఉల్లిపాయలు కేవలం రుచి కోసం మాత్రమే కాదు. అవి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇవన్నీ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఉల్లిపాయల నుంచి విటమిన్ సి, బి6, ఫోలేట్ లభిస్తాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ, కణాల పెరుగుదల, ఆరోగ్యకరమైన జీవక్రియ కోసం ఇవి అవసరం. ఉల్లిపాయలు అల్లైల్ ప్రొపైల్ డైసల్ఫైడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయి. ఉల్లిపాయలు డైటరీ ఫైబర్‌కు మంచి సోర్స్ అని చెప్పాలి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు ఫైబర్ అవసరం. వాటిని తినడం ఆపేస్తే మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలకు దారి తీయొచ్చు. ఉల్లిపాయల్లో అల్లిసిన్, క్వెర్సెటిన్ ఉంటాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను ఉల్లి కలిగి ఉంది. ఇన్ని గుణాలున్న ఉల్లిని మీరు తీసుకోవడం మానేస్తే.. కాలక్రమేణా దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఉల్లిపాయలు అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారం నుండి వాటిని తొలగించడం వలన ఆ పోషకాల లోపాలకు దారి తీస్తుంది. ఉల్లిపాయలను దూరంగా పెట్టడం వల్ల మాంగనీస్, పొటాషియం వంటి ఖనిజాలతో పాటు విటమిన్లు సి, బి6, ఫోలేట్ వంటివి శరీనానికి అందవు.



దీంతో రోగనిరోధక వ్యవస్థ బలహీనమవుతుంది. అలసట, రక్తం గడ్డకట్టడం, ఎర్ర రక్త కణాల డ్యామేజ్ అవ్వడం వంటి సమస్యలు వస్తాయి.

# ఖాళీ కడుపుతో పెరుగు తింటున్నారా..?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఉదయాన్నే పెరుగు తినడం వల్ల మొత్తం శరీరానికి మేలు జరుగుతుంది. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా, కాల్షియం ఉన్నాయి. ఇది ఎముకలను అలాగే కడుపుని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయాన్నే పెరుగు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఖాళీ కడుపుతో పెరుగు తింటే ఏయే వ్యాధులను దూరం చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం. పెరుగు తినడం వల్ల జీర్ణక్రియ బలపడుతుంది. కడుపు సమస్యలను దూరం చేస్తుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు పెరుగు తినవచ్చు. క్యాల్షియం, విటమిన్ బి-12, విటమిన్ బి-2, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పెరుగులో ఉంటాయి. వేసవిలో పెరుగులో చక్కెర కలిపి తింటే పొట్ట చల్లగా ఉంటుంది. ఇది కాకుండా, చక్కెర శరీరంలో గ్లూకోజ్ మొత్తాన్ని నిర్వహిస్తుంది, ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి, ఇవి పేగు ఆరోగ్యాన్ని బాగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో పెరుగు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగు అనేది ప్రోబయోటిక్ ఆహార పదార్థం. ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు వివిధ వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. పెరుగును ఖాళీ కడుపుతో తింటే 5 వ్యాధులను నివారిస్తుంది. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ కడుపు ఇన్ఫెక్షన్లు మరియు అజీర్తిని నివారిస్తుంది మంచి బ్యాక్టీరియా. ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ బ్యాక్టీరియా ప్రకోప ప్రేగు సింద్రోమ్, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి వంటి జీర్ణశయాంతర సమస్యల లక్షణాలను తగ్గిస్తుంది.

# పిల్లలు పుట్టడానికి కూడా ఏజ్ లిమిట్ ఉంటుందా?




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మాతృత్వపు అనుభూతిని పొందడం ప్రతి ఒక్కరి జీవితంలో గొప్ప వరం. ఒకప్పుడు చాలా చిన్న ఏజ్‌లోనే పెళ్లీలు జరిగేవి, బిడ్డకు జన్మను కూడా ఇచ్చేవారు. కానీ ఇప్పుడు అంతా మారిపోయింది. మూడు పదుల్లో పెళ్లి చేసుకోవడం, పెళ్లైన మూడు లేదా నాలుగు సంవత్సరాల వరకు పిల్లల గురించి ప్లాన్ చేసుకోకపోవడం అనేది నయా ట్రెండ్ అయిపోయింది. అంతే కాకుండా ప్రస్తుతం సంతానలేమి సమస్యలు కూడా అధికం అవుతున్నాయి. దీని కారణం వయసు అని కూడా కొందరు అంటున్నారు. అయితే పిల్లలు పుట్టడానికి కూడా ఓ ఏజ్ లిమిట్ అనేది ఉంటుందా? దీని గురించి నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. పెళ్లి జరిగింది. అందరూ ఇక ఓ కొడుకును కని ఇవ్వండి అని సరదాగా అయినా తమ మనసులో మాట బయటపెడుతుంటారు. కానీ ఆ జంట మాత్రం ఫైనాన్షియల్‌గా సెటిల్ అయ్యాకే పిల్లల గురించి ఆలోచిస్తాం అనే ధోరణిలో ఉంటుంది. అదే విషయాన్ని తమ పేరెంట్స్‌కు కూడా చెబుతున్నారు. కానీ, వారు వినరు ఏజ్ పెరిగితే పిల్లలు పుట్టరు, మాకు అయితే వారసుడిని ఇవ్వండి అని వాదిసున్నారు. మరి నిజంగానే ఏజ్ దాటితే పిల్లలు పుట్టరా అంటే? అలాంటిది ఏమీ లేదు అంటున్నారు నిపుణులు. ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ రిలీజ్ చేసిన ఓ సర్వే రిపోర్ట్‌లో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయి. మహిళలు పిల్లలు కనకుండానే తన ఏజ్ 30ని దాటేస్తున్నారని,
మరీ ముఖ్యంగా 90ంలో పుట్టిన మహిళలు పిల్లలను కన డానికి ఇష్టం చూపని ధోరణిలో ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా లేట్ మామ్ ధోరణి కొన సాగుతుందని, కానీ ఇది మహిళ ఆరోగ్య ంపై పుట్టే బిడ్డపై చాలా ఎఫెక్ట్ చూపి స్తుందని వారు తెలుపుతున్నారు.
స్త్రీ పునరు త్పత్తి వ్యవస్థకు కూడా కొన్ని కండీషన్స్ ఉంటాయి, గర్భం దాల్చడం అనేది చిన్న విషయం కాదు, ఎన్నో సమస్యలతో కూడుకున్నది. కానీ చాలా మంది త్వరగా పిల్లలను కనడానికి ఇంట్రెస్ట్ చూపడం లేదు, మగవారు కూడా ఇదే ధోరణిలో ఉన్నారు అని పేర్కొన్నారు.

## అలసటతో బాధపడుతున్నారా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
అనేక రకాల పోషకాలు, విటమిన్లు మన శరీరానికి అవసరం.. వాటిలో ఒకటి విటమిన్ డి.. విటమిన్ డి లోపం ఎముకలను బలహీనపరుస్తుంది.. ఇంకా కండరాలు నొప్పి, బలహీనత వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.ఇంకా అలసట.. నీరసం లాంటి సమస్యలు కూడా మొదలవుతాయి.. ఏ పని చేయాలన్నా.. ఆసక్తి ఏర్పడదు.. అందుకే.. ఇలాంటి లక్షణాలు ఏమన్నా కనిపిస్తే.. వెంటనే వైద్యులను సంప్రదించి విటమిన్ డి స్థాయిని తనిఖీ చేసుకోవాలి.. ఈ లోపాన్ని అధిగమించడానికి చాలా రోజులు పడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి..ఒకవేళ.. విటమిన్ డి లోపం ఉన్నట్లు నిర్ధారణ అయినట్లయితే.. ఈ లోపాన్ని అధిగమించడానికి, శరీరాన్ని మళ్లీ ఆరోగ్యంగా మార్చడానికి ఎంత సమయం పడుతుంది అనే విషయాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలి..అయితే.. విటమిన్ డి లోపాన్ని అధిగమించడానికి పట్టే సమయం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.. అవేంటో తెలుసుకోండి..విటమిన్ డీ లోపం తీవ్రత : విటమిన్ డి లోపం ఎంత తీవ్రంగా ఉంటే, దాన్ని అధిగమించడానికి, చికిత్స పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది.చికిత్స రకం : విటమిన్ డి లోపాన్ని అధిగమించడానికి, వైద్యులు సాధారణంగా విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవాలని సిఫార్సు చేస్తారు. సప్లిమెంట్స్ తీసుకునే మొత్తం.. వ్యవధి లోపం, తీవ్రతను బట్టి నిర్ణయిస్తారు. ఆరోగ్యం కూడా ముఖ్యమే : మీ మొత్తం ఆరోగ్యం బాగుంటే.. మీకు ఎలాంటి తీవ్రమైన వ్యాధులు లేకుంటే, విటమిన్ డి స్థాయిలు వేగంగా పెరుగుతాయి. విటమిన్ డిని గ్రహించే సామర్థ్యం: కొంతమందికి విటమిన్ డిని గ్రహించే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. దీని కారణంగా విటమిన్ డి స్థాయిని పెంచడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు.

# లివర్‌ని శుభ్రపరిచేందుకు ఈ డ్రింక్స్ తాగండి..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మానవుల జీర్ణవ్యవస్థలో కాలేయం అతిపెద్దది పాత్ర పోషిస్తుంది. అతి ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి. ఇది వివిధ పదార్థాల జీవక్రియతో సహా శరీరంలో వివిధ ముఖ్యమైన పాత్రలను పోషిస్తుంది. వ్యాధిగ్రస్తులైన లేదా అనారోగ్యకరమైన కాలేయం శరీరంలోని అన్ని జీవ వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. అందువల్ల, కాలేయం దాని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శుభ్రపరచడం చాలా ముఖ్యం. కాలేయం శుభ్రపడాలంటే ఇలా చేయండి. బాడీలో పొట్టభాగంలో ఎడమవైపు నొప్పిగా ఉంటే అది లివర్ సమస్య కావొచ్చు. లివర్ ప్రాబ్లమ్స్ ఉంటే కడుపు నొప్పిగా ఉంటుంది. లివర్ డీటాక్స్ అయ్యేందుకు కొన్ని డ్రింక్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని తాగడం వల్ల లివర్ డీటాక్స్ అవుతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఓ గ్లాసు వేడినీటిలో నిమ్మరసం కలిపి తాగండి. ఇందులోని విటమిన్ సి లివర్ డీటాక్స్ ఎంజైమ్స్‌ని ప్రేరేపించి పిత్త ఉత్పత్తికి సాయపడుతుంది. పిత్తం కాలేయంలోని కొవ్వుని విచ్ఛిన్నం చేయడానికి హెల్ప్ చేస్తుంది. బీట్‌రూట్‌లో ఎక్కువగా బీటాలైన్స్ ఉన్నాయి. ఇవి కాలేయ పనితీరుకి మద్దతిచ్చే యాంటీ ఆక్సిడెంట్. ఈ పాలని తాగితే లివర్ డీటాక్స్ అవుతుంది. అందుకే, తాజా బీట్‌రూట్ జ్యూస్ తాగితే లివర్ హెల్దీగా ఉంటుంది. పసుపులో కర్కుమిన్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పాలలో పసుపు వేసుకుంటే అవి మంచి డీటాక్సీఫైయర్ డ్రింక్‌లా పనిచేస్తాయి. అందుకోసం పాలలో కొద్దిగా పసుపు, నల్ల మిరియాల పొడి వేయండి. ఈ పాలని తీసుకుంటే అవి లివర్ హెల్త్‌ని కాపాడుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ ఉంటాయి. ఇవి ఓ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది లివర్ దెబ్బతినకుండా, డీటాక్స్ అవ్వడానికి హెల్ప్ చేస్తుంది. అందుకోసం రోజూ ఒకటి, రెండు కప్పుల గ్రీన్ టీ తాగితే లివర్ హెల్త్‌కి మంచిది. డాండెలైన్ రూట్ టీని వేడినీటిలో మరిగించి రెగ్యులర్‌గా తీసుకుంటే మీరు లివర్‌ని కాపాడుకోవచ్చు. ఈ టీలో కూడా లివర్ డిటాక్సీఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి పిత్త ఉత్పత్తిని ప్రేరేపించి లివర్ పనితీరుకి సాయపడుతుంది.

## ఈ మొక్క ఎక్కడ దొరికినా ఇంటికి ఖచ్చితంగా తెచ్చుకోండి..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఆయుర్వేదంలో అనేక మొక్కల్ని అనేక వ్యాధులు నయం చేయడానికి ఉపయోగిస్తూ ఉంటారు. ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కల్ని.. పలు అనారోగ్య, దీర్ఘకాలిక సమస్యల్ని తగ్గించడానికి ఉపయోగిస్తారు. ఈ మొక్కలు ఒక రకంగా చెప్పాలంటే వరం లాంటివి. వీటిల్లోకి జిల్లేడు మొక్క కూడా చేరుతుంది. సాధారణంగా ఈ మొక్కల్ని పూజలు చేయడానికి మాత్రమే ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఈ మొక్కను ఆయుర్వేదంలో ఎన్నో రకాల అనారోగ్య సమస్యల్ని తగ్గించడానికి వాడుతూ ఉంటారు. కీళ్ల నొప్పులు, దంత సమస్యలు, విరేచనాలు, మలబద్ధకం వంటి వాటి నుండి రక్షిస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్ల లక్షణాలు ఉన్నాయి. గాయాల్ని త్వరగా నయం చేయడానికి కూడా ఈ మొక్క యూజ్ అవుతుంది. ఈ మొక్కతో ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. తలనొప్పి: తలనొప్పిని తగ్గించడంలో జిల్లేడు మొక్క అద్భుతంగా పని చేస్తుంది. తలనొప్పిగా ఉన్నప్పుడు. జిల్లేడు ఆకుల్ని మొత్తగా గ్రైండ్ చేసి.. దీని పేస్ట్‌ని నుదిటిపై రాయండి. వీటిల్లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉండటం వల్ల తలనొప్పి, వాపు, ఎరుపు, చికాకు తగ్గుతాయి. చర్మ ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి: చర్మంపై దురదలు రావడం, తామర వంటి సమస్యలను తగ్గించడంలో కూడా జిల్లేడు ఆకు బాగా పని చేస్తుంది. జిల్లేడు ఆకుల పేస్టును మీకు దురద, తామర వచ్చిన ప్రదేశంలో రాసుకోండి. అంతే కాకుండా అనేక రకాల చర్మ ఇన్ఫెక్షన్లు పెరగకుండా సహాయ పడుతుంది.పైల్స్ తగ్గుతాయి: పైల్స్ సమస్యకి కూడా జిల్లేడు చెట్టు ఆకులు అద్భుతంగా పని చేస్తాయి. జిల్లేడు చెట్టు ఆకుల్ని పేస్టుల చేసి.. పైల్స్ గాయంపై తరచూ పెట్టాలి. ఇలా చేయడం వల్ల గాయం త్వరగా తగ్గుతుంది. నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.కీళ్ల నొప్పులు తగ్గుతాయి: చాలా మందిలో కీళ్ల నొప్పులు అనేవి సాధారణంగా ఉండే సమస్య. కీళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. అందులోనూ పెద్దవారిలో ఇవి ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇలాంటి వారు ఎక్కువ ఖర్చు పెట్టి మందులు కొనడం కంటే.. జిల్లేడు ఆకుల నుంచి తీసిన రసాన్ని తరచూ పూస్తూ ఉంటే త్వరగా ఉపశమనం ఉంటుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM